అమృతాంజనీవారి
వ్రణామరమంధు
Amrutanjan
RING WORM OINTMENT
— అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 53 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శనివారం 25-5-1957 Reg No M 1118 6 పేజీలు 7 నయాపైసలు

పన్నుల విధింపు వైఖరి కొంత సంస్కారం చెందే సూచనలు

విదేశీ ద్రవ్యం పుష్కలంగా ఉండటం ముఖ్యమని ఆర్థికమంత్రి హెచ్చరిక

రాబడి పన్ను విధింపులో కొన్ని రాహితీలు

ఇంతటి పన్నులు ఇక ఉండవు అని ప్రకటన

న్యూఢిల్లీ, మే 23 రాబడిపన్ను విధింపు ఆదాయపు మొత్తం - పరిమితిని-తగ్గించినందువల్ల, కొత్తగా ఆ పన్నులు కట్టవలసివస్తున్న జనానికి కొంత లాభాన్ని చూపించడానికి ఆర్థికమంత్రి శ్రీ టి టి, కృష్ణమాచారి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు

ఆ పన్నులు కష్టేవారి పిల్లల కోసమని కొన్ని మినహాయింపులను ప్రకటించడంద్వారా, ఈ లాభాన్ని చేకూర్చడానికి తాము ఆలోచిస్తున్నట్లు, శ్రీ కృష్ణమాచారి ఈ సందర్భంలో విశదం చేశారు.

పరిమితిని ఎందుకు తగ్గించారు?

"ఈ పన్ను విధింపు మొత్తాన్ని తగ్గించి తప్పదు. అప్పుడే ఈ పన్ను యొక్క క్షేత్రం విస్తరిస్తుంది. దుకాణదార్లు, ఇంకా ఇతరులు అనేక మంది ఈ పరిధిలోకి వస్తారు. ఇంతవరకు విరిచేట్లు రాబడి పన్ను పుస్తకాలలోకి ఎక్కలేదు. ఇప్పుడు వీరిని ఇట్లా ఎక్కించడం వల్ల, ఈ పన్ను ఎగవేతకు కొందరు చేస్తున్న పనులు పరాస్తం అయిపోతాయి" అని ఆర్థిక మంత్రి చెప్పారు.

బోగస్ కొద్దులు మొదలైన వాటి ధరల హెచ్చింపును, కొంత అటూ ఇటూ సర్దుబాటు చేసి, ఆ భారాన్ని గూడా ఒక విధంగా తగ్గించడానికి ప్రయత్నం చేస్తామని గూడా ఆర్థిక మంత్రి ఈ సందర్భంలో మాట ఇచ్చారు. "బాకీ తేకపర్ల ధరను పెంచడం బాగుంటుందని పిస్తోంది. తంతి తపాలా శాఖ వారు మాత్రం ఇందుకు సుముఖంగా లేరు" అన్నారు.

లోక్ సభలో పిట్టెటు ప్రతిపాదనలను గూర్చి జరిగిన చర్చకు శ్రీ కృష్ణమాచారి సమాధానం ఇస్తున్నారు. ఆయన తలా అన్నారు: ఆస్తి పన్ను, ఖర్చుల పన్నులను గురించి కొద్దిమాత్రపు మార్పులు చెయ్యడానికి గూడా నేను సిద్ధంగా వున్నాను.

ఇక ఇంతటి పన్నులు వుండవు

"ఇక ఈ ప్రణాళిక కాలంలో పెద్ద పన్నులు విధించడం అంటూ జరగదు. ఏవో చిన్న చిన్న పన్నులు కొన్నింటిని పడించినా, అది పెద్ద విషయం కాదు. 1956 లో నేను ఇప్పుడు ఈ పన్నుల నేను విధించడం వల్ల, ప్రభుత్వం ఆదాయం 800 కోట్ల రూపాయల దాకా పెరుగుతోంది. ప్రణాళికకు సంబంధించి వంతెవరకు 800 కోట్ల అధికం అవుతుంది.

అపరోక్ష సుంకాలవల 100 కోట్లు

నేను అనుకున్న పన్నీన్నీ అనుకున్నట్లు జరిగితే, ధనవంతులు పహాయ నిరాకరణ భావాన్ని వహించకపోతే, అపరోక్ష సుంకాలవల్ల (ఖర్చులమీద పన్నుతో పాటు) ప్రభుత్వానికి మరో 100 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది.

శ్రీ కృష్ణమాచారి, తమ పన్నుల ప్రతిపాదనలను సమర్థించుకున్నారు: నేను ఈ పన్నులను ఇప్పుడు ప్రతిపాదించాలంటే, అది వాటి తెలివి తేటలు చూపించడానికి కాదు. కాలాన్ని బట్టి హెచ్చింపు గ్రహించి, పిగూ చెప్పింది పదిలి పెట్టడానికి గాను. పంచవర్ష ప్రణాళికను సవ్యంగా అమలుజరిపి, దేశాన్ని ఇంకా మజబూతీ చేర్చాలంటే, కనీసం, ఈపన్నులను చేసితీరాలి. అందుచేతనే, వీటినిప్పుడు ప్రతిపాదించాను" అన్నారు.

విదేశీ ద్రవ్యమే పుష్కలంగా వుంటే

శ్రీ కృష్ణమాచారి మొత్తం 90 నిముషాల సేపు మాట్లాడారు. ఈ మాట్లాడినంత సేపు, పదేపదే, ప్రణాళికను గురించి, ప్రణాళికను నిర్వహించడం కోసం అవసరమయ్యే ధనాన్ని మూడుకోవలసిన అవసరాన్ని గూర్చి, ప్రసంగించారు. "ఈ ప్రణాళికకు వచ్చిన బాధ అంతా, విదేశీద్రవ్యం పుష్కలంగా లేకపోవడం వల్ల వస్తున్నది. ఆహారధాన్యాలు కొరతఅవుతూ వుండటం గూడా, ఈ బాధను ఇనుమడింప జేస్తున్నది. ప్రణాళిక సుళువుగా అమలు జరగాలి అంటే, 800, 400 కోట్ల విదేశీద్రవ్యం కావలసి వుంటుంది విదేశాలనుంచి ఆహార ధాన్యాలను తెప్పించేందుకు తగినంతమారక ద్రవ్యం దగ్గరవుంటే, ప్రణాళిక బాధల నన్నింటిని తుణంలో తీర్చి వేయగల్గుదును" అన్నారు.

ఈ చేత్తో తీసుకొని ఆ చేత్తో ఇస్తున్నాను

తాను ఇప్పుడు విధిస్తున్న పరోక్ష సుంకాలను సమర్థిస్తూ, ఆర్థిక మంత్రి ఇల్లా చెప్పారు: ఈ పరోక్షసుంకాలను, ప్రజలకు ఆర్థికి అవసరం లేని పదార్థాలమీద వేశాను. వీటి వల్ల 50 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. అయితే ఇందులో 25 కోట్లు ఆహార ధాన్యాలకు సహాయధన (సబ్సిడీ) రూపంలో తిరిగి ఇచ్చి వేస్తున్నాను. పంచదారమీద పన్ను వెయ్యకతప్పదు. దానివల్ల దేశంలో, దాని వాడకంతగ్గి, విదేశాలకు ఎగుమతి చెయ్యడానికి మిగులుతుంది. ఆఎగుమతి వల్ల వచ్చే డబ్బుతో, ఆహార ధాన్యాల దిగుమతులకు అయ్యే విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించుకోవచ్చు.

రాష్ట్రాలు ఎడ్లు; నేను బండితోలే వాణ్ణి

ప్రణాళికకు కావలసిన ధనాన్ని సమకూర్చుకొనే విషయంలో రాష్ట్రాలు కేంద్రము, బాధ్యతలను గురించి, గూడా శ్రీ కృష్ణమాచారి ఈ సందర్భంలో మాట్లాడారు. రాష్ట్రాలను ఎడ్లతో పోల్చారు. ఆఎడ్లను పూన్చిన బండీని, తోలేవాడితో, తన్ను పోల్చుకున్నారు శ్రీ కృష్ణమాచారి. ఈ ఉపమానాన్ని వివరిస్తూ తేలా అన్నారు. బండీనికట్టి, రైలు స్టేషనుకు తోలుకుపోతున్నానను కోండి. అప్పుడు రైలు వచ్చేస్తుంది. బండీని తొందరగా తోలితేనే గాని, అది అందదు. అప్పుడు ఏంచేస్తానంటే ముందు ఎద్దును కొంచెం హుషారు చేస్తాను. తోక మెలిపెడతాను. కమిచీ పెట్టి వాయిస్తాను. అట్లా తొందరగా ఆయెద్దును పరుగెత్తించి, స్టేషన్‌ను, సకాలంలో చేరుకుంటాను. ఒకవేళ అన్నీ చేసినా, ఆయెద్దు మొరాయిస్తేనే, బండీ దిగి, రైలు బండీని అందుకోడానికి పరుగెత్తుకు పోతాను. అట్లాగే, ఇప్పుడు రాష్ట్రాలనే ఈ ఎద్దులను ఎక్కువ ధనాన్ని ఆర్జించవలసిందిగా బలవంతం చేస్తున్నాను. బ్రతిమాలి వెబుతున్నాను. తోక మెలిపెట్టడానికి గాని, కమ్చీని ఉపయోగించడానికి గాని, జంకను. ఇన్ని చేసినా, పని జరక్కపోతే, నేనే ముందుకు పరుగెత్తుకు పోతాను."

ఇటీవల శ్రీ జవహర్లాల్ నెహ్రూ సింహళం వెళ్లినప్పుడు కొలంబో పురవీధుల వంపు కన్నారం.

అణ్వస్త్రాలనుగూర్చి జపాన్ భావం ఏమిటో భారతదేశం భావం అదే

ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటన

జపాను ప్రధానికి ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, మే 23: "అణ్వస్త్రాలను గురించి, అణుయుద్ధాన్ని గురించి, అణ్వస్త్ర ప్రమాదాలను గురించి, జపాను భావాలు ఎంత గాఢమో, భారతదేశం భావాలు, అంతే గాఢాలు" అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేటి రాత్రి, జపాను ప్రధానమంత్రి శ్రీ కిషికి విందుచేసిన సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

భారతదేశం అశాదిగా శాంతి కోసమే, పాటుపడుతూవున్న దేశం అని, ఆఖరికి భారత స్వాతంత్ర్య సమరం గూడా మహాత్మా గాంధీ నాయకత్వంలో శాంతియుతమైన పద్ధతులలోనే సాగిందని, ఆ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం గూడా, సాధ్యమైనంతవరకు, అదే మార్గాన్ని, అంతర్జాతీయ రాజకీయ రంగంలో భారతదేశం అనుసరిస్తున్నదని గూడా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విశదంచేశారు.

ప్రపంచ అగ్రరాజ్యాల కోవలో దేశం

జపాను ప్రధానమంత్రి శ్రీ కిషి తమ సమాధానంలో, భారతదేశాన్ని ప్రపంచ అగ్రరాజ్యాల కోవకుచెందిన దేశంగా వర్ణించారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నాయకత్వంక్రింద, భారతి ప్రజలు, స్వంత అభివృద్ధికి, ప్రపంచశాంతికి చేస్తున్న కృషిని మెచ్చుకున్నారు. అంతర్జాతీయ రంగంలో తిరిగి జపాను ప్రవేశించడానికి భారతదేశం చేసిన కృషికి కృతజ్ఞతను తెలిపారు.

అణ్వస్త్ర వ్యవహారాన్ని గూర్చి మాట్లాడుతూ శ్రీ కిషి ఈలా అన్నారు: "శాంతిని, మానవలోక సంక్షేమాన్ని, మనస్సులో పెట్టుకొనే జపాను, ఈ అణ్వస్త్ర పరీక్షలను ప్రతిఘటిస్తున్నది. ఈవిషయంలో ప్రపంచం అంతఃకరణను మేల్కొల్పాలని చూస్తున్నది."

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో జపాను ప్రజలను గట్టిగా మెచ్చుకున్నారు: జపాను ప్రజలలో కొన్ని గుణగణాలు వున్నాయి. వాటిని అణచడానికి వీల్లేదు. ఎటువంటి ప్రమాదంలోను అవి మొక్కపోవు. ఒకజాతి యొక్క జాణ్యాన్ని అటువంటి లక్షణాలే చాటి చెబుతాయి. విజయంలో ధైర్యాన్ని చూపించినట్లే, విపాదంలో గూడా ధైర్యాన్ని చూపించే జాతే, జాతి. జపానుజాతి అట్టిది" అన్నారు.

విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం

జపాను ప్రధాని శ్రీ నొబుసూకేకిషి ఇవాళ మధ్యాహ్నం 8-10కి విమానంలో ఇక్కడ దిగారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్, వాణిజ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రభృతులు ఆయనకు స్వాగతం ఇచ్చారు. జపాను ప్రధానిని చూడ్డానికి ఎంతోమంది జనంవచ్చారు. ఆయన విమానంలోంచి దిగగానే "భారత్ జపాన్ మైత్రీ చిరకాలం వర్ధిల్లాలి" అంటూ వారు నినాదాలు చేశారు. ఆ అనంతరం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, శ్రీ కిషిని, విమానాశ్రయంలో ప్రత్యేకం నిర్మించిన పందిరిలోనికి తీసుకు వెళ్లి, అక్కడ చేరిన వివిధ దేశాల రాయబారులకు ఆయన్ను పరిచయం చేశారు. ఇతర మర్యాదాదికాలన్నీ పూర్తి అయిన తరువాత శ్రీ కిషి, రాష్ట్రపతి భవనానికి వెళ్లారు.

ప్రపంచ శాంతికి ఇది దోహదం

విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భారతదేశం, జపానుల మధ్య సహకారంవల్ల ప్రపంచశాంతికి దోహదం లభిస్తుందన్న గట్టి విశ్వాసాన్ని శ్రీ కిషి వ్యక్తం చేశారు. "నాకు యింత కాలంనుంచో ఇక్కడికి వచ్చాడాని వుంది. ఇప్పటికి అది నెరవేరింది. ఈ దేశం అన్నా, ఈ దేశం ప్రజలన్నా నాకు ఎంతో గౌరవం వుంది. జపాను, భారతదేశం అతిపురాతనమైన దేశాలు వయ్యవీండ్లుగా సన్నిహితసంబంధం, ఈ రెండుదేశాలమధ్య వుంది. జపానుమతం, తత్వం, సాహిత్యం, లలితకళలు అన్నీ భారతదేశం ప్రాచుర్యంచేత బలపడినటువంటివే. అప్పుడు స్వాతంత్ర్యము, ప్రజాస్వామ్యము, మొదలైన భావాలలో, ఈ అనుబంధం మరీ బలపడుతోంది. ఈ రెండుదేశాలమధ్య సహకారంవల్ల ప్రపంచశాంతి బలపడుతుంది" అన్నారు.

ఇతర కార్యక్రమం

జపాను ప్రధాని ఇవ్వాళ్ల, రాజఘాట్‌కుపోయి, మహాత్మా గాంధీ సమాధిని దర్శించారు. రేపు రాష్ట్రపతిని దర్శిస్తారు, రాష్ట్రపతి అతిథ్యాన్ని స్వీకరిస్తారు. అనంతరం పత్రికావిలేఖరులతో గోష్ఠి చెప్పారు.

రేపు సాయంత్రం శ్రీ కిషికి పౌరసన్మానం జరుగుతుంది.

శ్రీ కిషి సుమారుగా రెండురోజులు మాత్రం గడుపుతారు.

అణ్వస్త్ర పరీక్ష నిషేధించాలి

నుకిషి సమిష్టి ప్రకటన

రంగూన్, మే 23: అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలని, నిరాయుధీకరణం కోసం గాఢమైన కృషి జరగాలని కోరుతూ, బర్మా-జపాను ప్రధానులు సమిష్టిగా నేడు ఒక ప్రకటన చేశారు.

ఈ ఇద్దరుగూడా, ఈ ప్రకటనలో, శాంతియుతంగా పరిష్కారం కాని, అంతర్జాతీయ సమస్య అంటూ ఏదీ లేదని విస్పష్టం చేశారు.

జపాను ప్రధాని శ్రీకిషి, బర్మాలో రెండు రోజులుండి, బర్మా ప్రధాని శ్రీ ఉనూతో మంతనాలను జరిపారు. ఆ మంతనాల అనంతరం నేటి ఉదయం ఈ ప్రకటన చేశారు. ఇందులో వీరు ఈ రెండు దేశాలమధ్య వర్తక వాణిజ్య సంబంధాలు పెంచుకోవాలన్న నిశ్చయాన్ని వ్యక్తం చేశారు. రెండు దేశాలు బౌద్ధాన్ని అనుసరించే దేశాలే గనుక ప్రపంచంలో శాంతికోసం కలిసి కృషి చెయ్యగలమన్న విశ్వాసాన్ని గూడా ఇందులో వీరు వ్యక్తం చేశారు.

నాలుగు జిల్లాలలో జమాబందీ వాయిదా

గ్రామోద్యోగుల ఆందోళనఫలితం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, మే 24: గ్రామోద్యోగులు చేస్తున్న ఆందోళన ఫలితంగా గుంటూరు, కృష్ణా, నెల్లూరు, పశ్చిమ గోదావరిజిల్లాలలో జమాబందిపని ఆగిపోయిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ చెప్పారు.

కాకినాడలో, భీమవరం వంటి స్టేషనరీ సామాన్లు తగినన్ని సప్లయి కాకపోవడం కూడా కొన్ని ప్రాంతాలలో జమాబందిపని ముందుకోడిగా జరగడానికి కారణమని శ్రీ పాయ్ అన్నారు. "రాష్ట్రంలో ధూమశకటు పనులు మామూలుగానే జరుగుతోంది; వాస్తవానికి శిస్తు వసూలు బాగా జరుగుతుంది. ఇంతవరకూ వచ్చిన సమాచారాన్ని బట్టి శిస్తు పర్ ఛార్జిని గ్రామోద్యోగులు వసూలు చేయడం లేదన్న సంగతి తెలియదు" అని కూడా శ్రీ పాయ్ వివరించారు.

అనంతపురం తాలూకా గ్రామోద్యోగుల వినతి

అనంతపురం, మే 21: సకాలంలో ఫారాలు సరఫరా చేయనందున జాబితా, ఓటర్ల జాబితా మొదలగు అదనపు పనులు తప్పనిసరిగా చేయవలసి వచ్చినందున జమాబందీ లెక్కలకు వ్యవధి లేదు గనుక సెలవులు జమాబందీకి వాయిదా ఇప్పించాలని ప్రభుత్వానికి అనంతపురం తాలూకా గ్రామోద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసింది. శ్రీ కె. రామచంద్రరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

వివిధ జిల్లాల సంఘాలు కోరినట్లు తీరబత్తెము లివ్వకపోతే ప్రభుత్వ పనులు చేయరాదని నిశ్చయించారు. గ్రామోద్యోగులకు గల వంశపారంపర్యపు హక్కు పునఃసమీక్షించరాదని కోరారు.

అరకులోయ అభివృద్ధికి డబ్బు

రెండవ ప్రణాళికలో రు 4 లక్షలు కేటాయింపు

హైదరాబాదు, మే 23: అరకులోయ అభివృద్ధికి రెండవ పంచవర్ష ప్రణాళికలో మొత్తం రు 4 లక్షల 75 వేలు కేటాయించారు. ఇందులో 1957-58 సంవత్సరానికి రు 1 లక్ష కేటాయించారు. మంచినీటి సౌకర్యం, ఆసుపత్రి, ఉద్యోగుల నివాస గృహాల నిర్మాణానికి ఈ డబ్బును వినియోగిస్తారు.

కొద్దిదూరపు ప్రయాణాలపై రైలుచార్జీల హెచ్చింపు ఉండకపోవచ్చు

లోక్‌సభలో రైల్వేమంత్రి సూచన: ఖర్చుల తగ్గింపుకోసం పెద్దభవనాల నిర్మాణం నిలుపుదల

న్యూఢిల్లీ, మే 23: కొద్ది దూరపు ప్రయాణాలపై రైలుచార్జీల హెచ్చింపు ఉండకపోవచ్చునని రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్ రాం యివాళ లోక్‌సభలో సూచించారు.

రైల్వే ఆయవ్యయ అంచనాలపై మూడురోజుల చర్చకు సమాధానమిస్తూ, సిమెంటు ఉక్కు వీలైనంత పొదుపు చేసుకొనడం అవసరమైనందున, 'డాబుకోసం పెద్దభవనాలను' నిర్మించేపని యావత్తు నిలిపివేయించానని శ్రీ జగ్జీవన్ రాం చెప్పారు.

వీలైనన్ని కొత్త రైలుమార్గాలు వేయాలనే కోరిక తనకు ఉన్నదని, ప్లానింగుకమీషనుకే, యింకా కొంత డబ్బు కేటాయింపుకోసం ప్రయత్నిస్తున్నానని, ఆ ప్రయత్నం ఫలించి, అవసరమైన సామాగ్రికూడా లభించేటట్లుగాఉంటే, కొత్త రైలుమార్గాల దర్యాప్తుకు ఉత్తర్వు చేయడానికి సిద్ధమేనని రైల్వేమంత్రి అన్నారు.

డబ్బు సామాగ్రి కొరతగా ఉన్న యీ సమయంలో, రైళ్లలో రద్దీ తగ్గించడం సాధ్యంగాదని, ఏమైనా రెండవ పంచవర్ష ప్రణాళిక సాఫల్యానికి మూలమైన, సరకుల రవాణాకే తను ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు.

ఈ మూడు రోజుల చర్చసందర్భంలో సభ్యుల విమర్శలకు, సూచనలకు అన్నింటికీ రైల్వేమంత్రి సమాధానమిచ్చారు.

కేంద్ర ప్రభుత్వపు ఆయవ్యయ అంచనాలలో, ఆర్థికమంత్రి సంకల్పించిన రైలుప్రయాణపుఛార్జీల హెచ్చింపు, కనీసం కొద్ది దూరపు ప్రయాణాలకైనా వర్తింపచేయకుండా చేయాలని పలువురు సభ్యులు చర్చసందర్భంలో అడిగారు. ఇందుకు రైల్వేమంత్రి ఇలా సమాధానమిచ్చారు:

"ప్రయాణపు ఛార్జీలనుగురించి సభ్యులు చెప్పినదని విన్నాను. ఇదంతా ఆర్థికమంత్రి దృష్టికి తెస్తాను. కొన్ని మైళ్ళ ప్రయాణానికి యీ ఛార్జీల హెచ్చింపు వర్తింపచేయరాదని సభ్యులు సూచించారు. ఈ విషయాన్ని ప్రభుత్వపు ఆలోచనతో పరిశీలిస్తుందనే, నా నమ్మకం."

ప్రయాణీకుల రద్దీ

రైళ్లలో ప్రయాణీకులరద్దీ అట్టే తగ్గించడం సాధ్యంగాదని, శ్రీ జగ్జీవన్ రాం నిర్మొహమాటంగా చెప్పారు. "రద్దీ తగ్గించాలని ఎంతగా అనుకొన్నా, డబ్బు, అవసరమైన సామాగ్రి కొరతగా ఉన్న యీ పరిస్థితిలో, రెండవ పంచవర్ష ప్రణాళిక అమలుజరిగే యీ బడ్జెట్లు, రద్దీ అట్టే తగ్గించడం సాధ్యమయ్యేపనికాదు" చేయగలిగిందల్లా, రద్దీ కొన్నిచోట్ల మరీ అతిగా ఉండకుండా, వివిధ మార్గాలలో సమంగా ఉండేట్లు చూడడం. ఇది చేయగలిగినా గొప్ప ఘనకార్యమే అవుతుంది.

"అదనపు డబ్బు కేటాయించవలసిన అవసరాన్ని నేను ప్లానింగు కమీషనుకు వచ్చి చెప్పగలిగితే, దేశం అడ్డు ఇవ్వగలిగితే, రైళ్ళను ఎక్కువచేసి, రద్దీ తగ్గింపవచ్చు. కాని, రెండవ పంచవర్ష ప్రణాళికకు ఆధారమైన సరకుల రవాణాకే, నేను ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను" అని రైల్వే మంత్రి అన్నారు.

కొత్త రైలు మార్గాలు

"కొత్త రైలు మార్గాలు వేయాలని, దర్యాప్తు జరిపించాలని చాలామంది అడిగారు." మాటుకు మాకు కూడా వీలైనన్ని కొత్త రైలు మార్గాలు వేయించాలనే ఉన్నది. ఇందుకోసం ప్లానింగు కమీషనుకు ఎక్కువ డబ్బు కావాలని ప్రయత్నిస్తున్నాను. ఈ ప్రయత్నం ఫలించడమన్నది, ప్లానింగు కమీషనుకు ఉంటే ద్రవ్యాధారాలను బట్టి ఉంటుంది. యీ ప్రయత్నం ఫలిస్తే వీలైనన్ని కొత్త రైలుమార్గాల దర్యాప్తుకు ఉత్తర్వు చేసేందుకు సిద్ధమేనను. డబ్బు, కావలసిన సామాగ్రి దొరికితే, ఇప్పటి రైలు మార్గాలకు దూరంగా ఉన్న ప్రాంతాలకు రైలు మార్గాలు యేర్పాటుచేసే పని ప్రారంభిస్తాను" అని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు.

రైల్వేస్టేషన్‌లలో, మంచినీటి వసతి పాయం, విశ్రాంతి మందిరాలు, తదితర సౌకర్యాల విషయం పరిశీలించి చేతనైనంతమటుకు చేస్తానని చెప్పారు.

పెద్ద భవనాల నిర్మాణం నిలుపుదల

సిమెంటు, ఉక్కు, వీలైనంత ఎక్కువగా పొదుపు చేసుకోవడం అవసరం గాబట్టి, "డాబుకోసం పెద్ద భవనాల" నిర్మాణం నిలిపి వేయించానని, రైల్వే మంత్రి చెప్పగానే సభలో అందరు హర్షధ్వానాలు చేశారు. మద్రాసులో భవన నిర్మాణం గురించి ఇటీవలే మద్రాసు పత్రికలలో ఏవో చూచాను. అని రైల్వే మంత్రి అనగానే, మద్రాసు సభ్యుడు ఒకడు "అనేక అంతస్తుల చలవభవనం" అన్నారు.

శ్రీ జగజ్జీవనరాం: ఈ భవననిర్మాణం పని ఆపుచేయించాను. కొరకంచు పూడులో జవరల్ మేనేజరు కార్యాలయభవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపనచేసినట్లు మొన్న పత్రికలలో చూచాను. (ఇది ఎంతో ఖర్చు పెట్టి కట్టాలను కొన్నభవనం) ఈ భవననిర్మాణం ఆపుచేయించాలని, జవరల్ మేనేజరుకు కబురుపంపవలసిందిగా రైల్వే బోర్డును ఆదేశించాను. ఇంత పెద్దభవనం అవసరం కొద్దిపాటి భవనంచాలు.

మహబూబ్‌నగరం రైలుప్రమాదం

మహబూబ్ నగర్ రైలు ప్రమాదవిచారణసంఘం తీర్పును ప్రభుత్వం నిరాకరించడం సబబేనని, రైల్వేమంత్రి చెబుతుండగా, సభ్యులు హేళనచేశారు.

"ఇది న్యాయవిచారణకాదు. కేవలం ఒక సంఘం (కమీషన్) జరిపిన విచారణ ఇది న్యాయవిచారణకాదు అన్న సంగతి మీకు తెలియజానికే ఆ పదం చేస్తున్నాడేలేదు" అని జగ్జీవనరాం అన్నారు.

ఒకసభ్యుడు: అయితే హైకోర్టు న్యాయమూర్తిని ఎందుకు అవమానించినట్లు?

శ్రీజగ్జీవనరాం: హైకోర్టు న్యాయమూర్తి అయితేకాదన్నాను. ఇది 1952 విచారణ సంఘాలచట్టంకింద యేర్పాటుచేసిన సంఘం మాత్రమే. సభ్యులు అనటం పరిశీలిస్తే, యిది విచారణసంఘం మాత్రమేనని తెలుస్తుంది.

ఒకసభ్యుడు: కేవలమిటి?

శ్రీజగ్జీవనరాం: చాలా కేవలం ఉన్నది.

"ఇదికేవలం సాంకేతికమైన సమస్య. ఏదో కొద్దిమంది అధికారుల శిక్షించడమే అన్నంత కేవలవిషయంగాదు. ఈవిచారణసంఘం శిక్షార్హులను ప్రభుత్వం అనుమతించినట్లయితే దేశంలోఉన్న రైలుపరిశ్రమలన్నీ మళ్ళాట్టవలసిందే. రైల్వేలలో నేగాదు, ప్రభుత్వశాఖలలోగూడా పనిచేస్తున్న సాంకేతిక ప్రవీణులు, యీ న్యాయమూర్తి అభిప్రాయాలతో ఏకీభవించకపోతే, అందుకనే విచారణ సంఘం నిర్ణయాలను ప్రభుత్వం ఒప్పుకోలేదు."

రైల్వే పనివారిపై చర్య

కార్మిక సంఘ కార్యకలాపాలలో పాల్గొన్న కార్మికులపై రైల్వే అధికారులు కక్ష గట్టిచర్య తీసుకొంటున్నారనే ఆరోపణలను రైల్వేమంత్రిఖండించారు. ఇలాంటివి ఎక్కడైనా జరిగినట్లు తన దృష్టికి తెస్తే విచారణ చేస్తానన్నారు. కార్మిక సంఘ కార్యవర్గ సభ్యుడు గానివ్వండి కాకపోనివ్వండి, ఏ కార్మికుడైనా, అగౌరవంగా మర్యాదలేకుండా క్రమశిక్షణరీత్యా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే సహించేదిలేదు అని హెచ్చరించారు.

"రైల్వే పనివారలందరికీ, ఒకే సమాఖ్య ఉండడం మంచిది. పనివారల కీవిషయం కర్తవ్యాన్నిచ్చేందుకు ప్రయత్నిస్తాను. ఒక సమాఖ్య ఉండడం కార్మికులకేగాదు, రైల్వే పరిపాలనకు, దేశానికి కూడా మంచిది" అన్నారు.

మరో వేతన సంఘం సాధ్యంగాదు

రైల్వేపనివారు జీతభత్యాల పునర్నిర్ణయానికి ఇంకో వేతన సంఘాన్ని నియమించాలనే సూచనకు జవాబిస్తూ "ఈవిషయాన్ని పరిగా ఆలోచించాలి. కేంద్రప్రభుత్వ ఉద్యోగులకూ ఇలానే అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకన్నా తక్కువ జీతాలు తీసుకొనేవారే రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగుల పంగతేమిటి?" అన్నారు.

జాలంగర తరగతి ఉద్యోగులకు ఉద్యోగాభివృద్ధి అవకాశాలు కల్పించాలనే తన ఆసక్తి అని, యిందుకోసం

(తరువాత చూడుడు)

షష్టిపూర్తి తరువాత సంస్కృత పట్టం

కాశీ, మే 22: ఈ సంవత్సరం జరిగిన "ఆచార్య" పరీక్షలకు సంస్కృతంలో ఉన్నతపరీక్ష (60 సంవత్సరాల వృద్ధనారీ శ్రీమతి లక్ష్మీదేవి అయ్యర్ బోజరై కృతార్థులయ్యారు.

ఆమెకు కుమారులు, కుమార్తె మనుమలు ఉన్నారు. కుమార్తె విశ్వవిద్యాలయంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. (స్వ. వి.)

కావలెను

ఒక డీజిల్ లాంచి నడుపుటకు మంచి అనుభవము దార్ఢ్యము కలిగి, తుపాకులేసిన లైసెన్సుగల సరంగు ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. వయస్సు 40 సం॥లకు పైబడియుండరాదు. అలవెన్సులు కాకతీతము, రు 100/-లు వరకు వుండును. దరఖాస్తులు అందుకొనుటకు చివరి తేది 31-5-57.

మోయీ మహబూబ్,
ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.,
మెకానికల్ & పోర్టు డివిజన్,
తుంగభద్ర ప్రాజెక్టు, మునిరాబాద్,
రాయచూర్ జిల్లా.

కావలెను

ఆంధ్రలో ఆఫీసర్లగా పనిచేయుటకర్హీడు పొందుటకు, దక్షిణ ఇండియాలో నున్న ఒక ప్రముఖ మెడ్యూలు బ్యాంకుకారికి, మంచి విద్యావంతులైన దృఢమైన యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కనీస విద్యార్హతలు:-

భారతదేశమునకు చెందిన యూనివర్సిటీ గ్రాడ్యుయేటు. తెలుగు భాషలో మంచి పరిజ్ఞానము తప్పక కలిగి యుండవలెను. హైదరాబాద్, సికింద్రాబాద్, అనంతపూర్, కాడిపట్రి, ఉరవకొండ, హిందూపూర్, కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, గుంటూరు, కర్నూలు, పంబ్యాల, ఆదోని, విజయవాడకు చెందిన అభ్యర్థులకు ప్రాముఖ్య మీయబడును.

ఎన్నుకొనిన అభ్యర్థులకు 1½ సంవత్సరములు శిక్షణ కాలములో నెలకు రు 100/- జీతము యీయబడును. భాగ్యమైన ఉద్యోగములకు తీసుకొనబడినవారు పదవత్ బ్యాంకులో జాతీయము ఆఫీసర్ల గ్రేడులో కన్ఫరమ్ చేయబడుదురు. పెన్షనీయబల్సులో పొందిన దరఖాస్తులను ఈ క్రింది ఎడ్రసుకు 31-5-57 లోగా పంపవలెను. బాక్సు నెం॥ 1022, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

STUD BUTTONS
by 'BIERI'



Blessed gold colour, — guaranteed untarnishable, superbly finished, in various designs.

BIERI PRIVATE LIMITED
Shell Court, Lansdowne Road, Bombay 20.



జామ్-బక్
పిడను తలపుతైపై వ్యాధులను, గజ్జిని త్వరలో నివారించును

అమూల్య మూలికలతో గూడిన జామ్-బక్, ప్రపంచంలోకల్లా అత్యుత్తమ ఆర్యరోగ నివారిణి. జామ్-బక్ రోగకారక జంతువులను తుదముట్టిస్తుంది, పొడుగు కమత్తు మరియు తుది మరియు త్వరలో దర్మమును మరల ఆరోగ్యస్థితికి తెచ్చును.

జామ్-బక్ ఇతర చర్మ వ్యాధులన్నిటికిని, పాయములకు కూడ అత్యుత్తమ నివారిణి.



పోస్ట్ ఫ్రీ రేటెంట్లు! జాడా & కంపెనీ, 66, సైదప్పనాయక్ వీధి, మద్రాసు-8.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాదు, మే 22: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖలో, సంయుక్త కార్యదర్శిగాఉన్న శ్రీ డి. సూర్యనారాయణస్వామిని, ఆ శాఖలో అదనపు కార్యదర్శిగా నియమించారు.

హైదరాబాదు నగర సివిల్ కోర్టు న్యాయమూర్తిగాఉన్న శ్రీ సయ్యద్ మహమూద్‌ను, నిజామాబాద్ జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమించారు. స్వీకరించిన తేదీనుంచి వీరు ఆ పదవిలో ఉన్నట్లు.

హోశాఖ మున్సిఫ్ మేజిస్ట్రేటును, మే 11 నుంచి మరో 8 నెలలపాటు వరంగల్ స్పెషల్ మేజిస్ట్రేటుగా నియమించారు. వీరికి ప్రథమ శ్రేణి మేజిస్ట్రేటు అధికారాలుంటాయి.

నల్గొండజిల్లా వైద్యాధికారి శ్రీ అఫీజ్ అహ్మదీని, డా॥ రామచంద్రారెడ్డిస్థానే గుంటూరు వైద్యకళాశాలకు బదిలీచేశారు. శ్రీ అహ్మదీ అదనపు సివిల్ సర్జన్‌గాను, బాలచికిత్సా శాస్త్రంలో అధ్యాపకులుగాను, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో, బాలల రోగనివారణ వైద్యులుగా పని చేస్తారు.

ఆదిలాబాద్ జిల్లా వైద్యాధికారి డా॥ సయ్యద్ గౌసుద్దీన్-నాగార్జున సాగర్ ఆనకట్టవద్దనున్న ప్రాజెక్టు ఔషధాలయంలో ప్రధాన వైద్యాధికారిగా పనిచేయడానికి బదిలీచేశారు. ఇప్పుడే పదవిలోఉన్న, డా॥ పి. రామారెడ్డిని తాత్కాలికంగా పనిచేయడానికి ఆదిలాబాద్ జిల్లా వైద్యాధికారిగా నియమించారు. వీరు స్వీకరించిన తేదీ లగాయతూ, యీ కొత్తపదవులలో ఉన్నట్లు.

సికిందరాబాదు కే. ఇ. ఎం. ఆసుపత్రిలో వైద్యుడుగావున్న డా॥ వి. ఎస్. శఠమనాధన్‌ను, ఆంధ్ర వైద్యకళాశాలలో రోగలక్షణ శాస్త్రంలో అధ్యాపకుడుగాను, కింగ్ జార్జి ఆస్పత్రిలో వైద్యుడుగాను పనిచేయడానికి విశాఖపట్టణం బదిలీచేశారు. స్వీకరించిన తేదీనుంచి, ఈఉద్యోగంలోఉన్నట్లు.

కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల రోగచికిత్సకురాలుగా ఉన్న డా॥ కుమారి సి. వి. రమణిని, విశాఖపట్టణం స్త్రీల, పిల్లల ఆసుపత్రి (విక్టోరియా ఆసుపత్రి) సూపరింటెండెంటుగాను, ఆంధ్ర వైద్యకళాశాలలో మంత్రసాని శాస్త్రంలో అధ్యాపకురాలుగాను పనిచేయడానికిబదిలీచేశారు. స్వీకరించిన తేదీనుంచి ఈ ఉద్యోగాలలో ఉన్నట్లు. విక్టోరియా ఆసుపత్రిలోనూ, ఆంధ్ర వైద్యకళాశాలలోనూ ఇప్పుడే ఉద్యోగాలు నిర్వహిస్తున్న డా॥ కుమారి కనకదుర్గాంబను, హైదరాబాదులోని నిలోఫర్ ఆసుపత్రి సివిల్ సర్జనుగా బదిలీచేశారు.

హైదరాబాదు నిలోఫర్ ఆసుపత్రిలో సివిల్ సర్జన్‌గావున్న డా॥ కె. వి. దేశాయిని సికిందరాబాద్ కె. ఇ. ఎం. ఆసుపత్రికి బదిలీచేశారు.

హైదరాబాదు జిల్లా అమీర్‌పేట ప్రభుత్వ ఔషధాలయంలో అసిస్టెంట్ సర్జన్ డా॥ పి. ప్రభాకరరావును, వరంగల్ జిల్లా ములుగు సమాజికేంద్రానికి డా॥ ఎం. ఎ. అలీంస్థానే బదిలీచేశారు. డా॥ అలీంను అమీర్‌పేట చికిత్సాలయానికి బదిలీచేశారు.

అసిస్టెంట్ సర్జన్ డా॥ మైసూరు హనుమంతరావును, బహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రినుంచి, అమ్రాబాద్‌కు బదిలీచేస్తూ చేసిన ఉత్తర్వును రద్దు చేశారు. ఆసుపత్రిలో అసిస్టెంట్ సర్జనుగా వున్న డా॥ పి. జయరావును అమ్రాబాద్ (మహబూబ్‌నగర్ జిల్లా) ఔషధాలయానికి బదిలీచేశారు.

తూదినుచ అసిస్టెంటు సర్జన్ బదిలీల రద్దుచేయడమైంది.

కరీంనగర్ జిల్లా మంథని ఔషధాలయం అసిస్టెంటు సర్జన్ డా॥ యాదగిరిరావు.

హైదరాబాదు నగరానికి చెందిన ఆసుపత్రి అసిస్టెంటు సర్జన్ డా॥ కె. భాస్కరరాయుడు.

మహబూబ్‌నగర్ జిల్లా జాజిపల్లి ఔషధాలయ అసిస్టెంటు సర్జన్ డా॥ రమేశచందర్ మహేంద్ర.

నరోజనీదేవి ఆసుపత్రిలో, రిజర్వు డ్యూటీ అసిస్టెంటు సర్జన్ డా॥ పి. రంగస్వామి.

మంథని ఔషధాలయ అసిస్టెంటు సర్జన్ డా॥ డి. యాదగిరిరావు, జాజిపల్లి ఔషధాలయ అసిస్టెంటు సర్జన్ డా॥ రమేశ్ చంద్రదర్ మహేంద్ర డి. ఓ. కోర్సులకు ఎంచుకోబడినందున వారికి ఉన్న కేలవు వాడుకోనందుకు అనుమతించారు. ఉద్యోగ బాధ్యత; తమ స్థానే వచ్చే వారికి బప్పగించే రోజునుంచి కేలవుపై వెళ్ళవచ్చు.

అడవులడిప్యూటీకన్సర్వేటర్ (మహబూబ్‌నగర్) శ్రీ కె. ఆర్. రెడ్డిని, నిజామాబాద్ డివిజన్‌లో శేఖరం స్థానే జిల్లా అటవీ అధికారిగా నియమించారు. శ్రీ శేఖరంను మహబూబ్‌నగర్ డివిజన్‌లో జిల్లా అటవీ ఉద్యోగిగా శ్రీ వి. నారాయణరెడ్డి స్థానే బదిలీచేశారు. డిప్యూటీ కన్సర్వేటర్‌గాను, జిల్లా అటవీ అధికారిగాను మహబూబ్‌నగర్ డివిజన్‌లో ఉన్న శ్రీ వి. నారాయణరెడ్డిని కొందూరు డివిజన్‌లో జిల్లా అటవీ అధికారిగా బదిలీ చేశారు.

కాంట్రాక్టుపరంగా అసిస్టెంట్ కన్సర్వేటర్‌గాను, జిల్లా అటవీ అధికారిగాను పనిచేస్తున్న శ్రీ టి. కృష్ణమూర్తిని శ్రీ కె. ఆర్. రెడ్డి స్థానేకు అటవీ ప్రణాళిక ఉద్యోగి (నెం॥ మహబూబ్‌నగర్) గాబదిలీ చేశారు. తాడిపత్రి పురపాలక సంఘ కమీషనర్ శ్రీ ఎం. ఎస్. వరప్రసాదరావును వర్సాపురం నగరానికి బదిలీ చేశారు.

కేంద్ర ప్రభుత్వపు కొత్త పన్నులు

సోషలిస్టు పార్టీ ప్రతికూల్యం

హైదరాబాదు, మే 22: ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం విధించగలిచిన కొత్త పన్నులకు, తీవ్ర ప్రతికూల్యం వ్యక్తం చేయవలసిందిగా, సోషలిస్టుపార్టీ, జిల్లా తాలూకా సంఘాలకు ఆదేశం పంపింది.

ఈ విషయం తెలుపుతూ పార్టీకేంద్ర కార్యాలయం జారీచేసిన ప్రకటనలో యిలా ఉన్నది.

"ఆదాయాలను పునఃపంపిణీచేయకుండా, పరోక్షపు పన్నులను ఏమాత్రమూ ఎక్కువచేయడం తగదు. పట్టణాలలో ఉండేవారికి ఆదాయపు గరిష్ఠ పరిమితిని నెలకు రు 1000/-లు పెడుతూ ఏ ఒక్కరి ఆదాయము నెలకు రు 100/-లకు తగ్గకుండా కనీస పరిమితి నిర్ణయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. కుటుంబ కనుతానికి ఇన్నిరెట్లు చొప్పున ఉంచుకోదగిన భూమికి గరిష్ఠ పరిమితిపెట్టాలి. గిట్టుబాటుగాని కమతాలపై భూమి శిస్తు మినహాయించాలి. ఆహారధాన్యాలపై కొన్ని ప్రభుత్వమే వేసే పట్టి, ధరలద్వారా ప్రజలను లూటీచేయడం ఆరికట్టాలి. ఇలా చేయలంటే రెండవ పంచవర్ష ప్రణాళిక స్వరూపం ముఖ్యంగా ప్రాథమిక రంగంలో భారీగా జాతీయం చేయడానికి సంబంధించినతమటుకు మారిపోవాలి"

ధనవంతులు కనీసం మిగతావారితో సమంగానయినా త్యాగం చేయాలనే మాట లేకుండా, పేదలపై, యిలా పన్నులభారం పడవేసే నైతికమయిన హక్కు ఏ ప్రభుత్వానికీ లేదు. సంపదపైనా, ఖర్చుపైనా చేయాలసిన్న పన్నులపైకుంటేప్ప మరేమీ కాదు.

"ఈ పన్నుల ప్రతిపాదనలపై వచ్చిన విమర్శ చూస్తే, రాజకీయపార్టీలు ఎంత నీతిజాతిలేని అవకాశవాదానికి ఎంతలాంగుతాయో తెలుస్తుంది. ఇలాంటి అవకాశవాదమేఎన్నికలలోస్పష్టమయింది. బడా విమర్శకులసేవాతెరవికీ పంచవర్ష ప్రణాళికలో పెద్ద లోపాలేవీ కనిపించలేదు."

ప్రతిపక్షాలనేవి యీవిధంగా చేయాలని, ప్రజలను కోరడం చేస్తున్నాయి. ప్రభుత్వ పన్నులకన్నా కూడా, యీ వంచన చాలా నీచమైనది."

కొత్త పన్నులపట్ల ప్రజల ఆక్షేపణ

సూర్యాపేట, మే 19: పాంగీర్ పంచాయతీ మండలి అధ్యక్షాన్న జరిగిన బహిరంగసభలో క్రొత్తపన్నులపట్ల ఆక్షేపణ తెలుపుతూ తీర్మానించారు, జహీరాబాద్ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు.

శ్రీ యస్. విజయభాస్కర్ ప్రసంగిస్తూ ధనికులపై కాగా అదనపుపన్నులు పడటం సమంజసమే అయినా పంచదార, అగ్గిపెట్టెలు, కాఫీ వంటి పొదారణ నిత్యావసరవస్తువుల ధరలు కాగా పెరిగినందుకు ప్రభుత్వాన్ని విమర్శించవలసివుందన్నారు.

అధ్యక్షులు మాట్లాడుతూ యుద్ధకాలంలో కూడా ధరలు యిలా పెరగలేదన్నారు. రైతులు వాణిజ్యపంటలపై మోజుతగ్గించి ఆహారధాన్యాలను ఎక్కువగా పండించాలని, ఇండు కనుగుణంగా పట్టాలు రూపొందిస్తే మంచిదని చెప్పారు.

శ్రీ సన్నేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకులే గనుక మొదట్లో రైతులకు విపరీతంగా అప్పుఇచ్చివుండకపోయినట్లయితే, యీరోజు ధరలు ఇంత పెరగేవి కావని తెలిపారు.

చీరాలలో కాఫీగింజల పంచదార ధర పెరుగుదల

చీరాల, మే 22: కేంద్ర బడ్జెటు ప్రతిపాదనల ప్రకటన ఫలితంగా, మార్కెటులో కాఫీగింజలు, పంచదారకు ధరలు పెరిగినవి. కాఫీ గింజలకు పౌండుకు అర్ధ రూపాయి తొప్పున, పంచదారకు పౌండు మీద నాలుగు పైసల ధరలు పెరిగినవి. బియ్యము నకు కూడ మూడికకు రెండణాల వరకు పెరిగినది.

స్వ. వి.

విశాఖలో నూనె పారిశుద్ధ్య కర్మాగారం

బొంబాయి, మే 21: విశాఖపట్టణంలోని కాల్‌టెక్స్ నూనె పారిశుద్ధ్య కర్మాగారంలో పరిశుభ్రపరచిన 6 వేల టన్నుల కిరసనాయిలు, డీజిల్ నూనె తొలిసారిగా (కర్మాగారం ఏర్పాటైన తరువాత) కలకత్తాకు ఎగుమతయ్యాయి.

కర్మాగారం ఈ నెలలో మరో 8 వేల టన్నుల "భర్నెస్ ఆయిల్", "హైస్పీడ్ డీజిల్ ఆయిల్" విశాఖ ప్రాంతానికి సరఫరా చేస్తుంది.

ఇకమీదట పారిశుద్ధ్య కేంద్రం వివిధ రకాల నూనెలను పరిశుభ్రపరచి గలనగుతుంది కాబట్టి జాతిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం తగ్గిపోతుంది. కర్మాగారం నుంచి ప్రతి సంవత్సరం 811 వేల టన్నులు వైళ్ళ మీద, 282 వేల టన్నులు పీడలమీద పరిశుభ్రపరచిన నూనె దేశం నలుమూలలకు సరఫరా అవుతుంది.

పురపాలక సంఘానికి కమీషనర్‌గానూ ప్రత్యేకాధికారిగానూ, నియమించారు. ఇప్పుడే పదవిలోఉన్న శ్రీ ఎన్. పేరరాజుకు తాడిపత్రి పురపాలక కమీషనరుగా బదిలీ చేశారు.

రాష్ట్ర వార్తలు

తెనాలి

శ్రీ వెంకట గౌరీశంకర నాట్యమండలి సభ్యులు 16 వ తేదీన హనూమేశమైపై ప్రఖ్యాతి ఆంధ్రనటుడు శ్రీ పారుపల్లి సుబ్బారావు మృతికి సంతాపం వెల్లడించారు. మండలి కార్యదర్శి శ్రీ తోమలూరు శ్రీరామమూర్తి సంస్థ తరపున శ్రీ సుబ్బారావు కుటుంబానికి సానుభూతి తెల్పారు.

విజయవాడ

పట్టణ ఎమెచ్యూర్స్ నాటక సమాజం కార్యవర్గ సభ్యులు 10 వ తేదీన శ్రీ జి. శేషగిరరావు అధ్యక్షతన సమావేశమై, సుప్రసిద్ధ నాటక రచయిత శ్రీ కొప్పరపు సుబ్బారావు మృతికి సంతాపం ప్రకటించారు. శ్రీ చిరంజీవి, శ్రీ సుబ్బారావు ప్రతిభా విశేషాలను కొనియాడారు. ఆంధ్ర నాటక సమాజాల సమాఖ్య వారు శ్రీ సుబ్బారావు అసంపూర్తిగా విడిచిపోయిన ఆంధ్ర నాటక రంగ చరిత్రను మరొక మంచి రచయిత ద్వారా పూర్తి చేయించాలని సమావేశములో విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రి

ఆంధ్రాబ్యాంకు 18 శాఖల ప్రతినిధులు యిటీవల శ్రీ ఎల్. వి. సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమై, కార్యదర్శి శ్రీ డి. కృష్ణమూర్తి సమర్పించిన నివేదికను సమాలోచించారు. బ్యాంకు యజమానులకూ ఉద్యోగులకూ ప్రస్తుతము పడుతూవున్న తగాదాలు పరిష్కారములు అందులో తెలిపారు. ఐక్యతతో కృషి చేస్తే తమ కనీస కోర్కెలు సఫలమవుతాయని పలువురు ప్రసంగించారు. (స్వ. వి)

చీరాల

పటరాజ కళాసమితి సమావేశం శ్రీ పి. శ్రీహరిరావుఅధ్యక్షతన జరిగినది.

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ లలితకళలను గూర్చి ఉపన్యసించారు. శ్రీ కేసూరి ఉమామహేశ్వరరావు వేణువు వాయించారు.

బందరు

తూర్పు కృష్ణా యస్. జి. టి. సంఘ మహాసభ యీనెల 17 వ శ్రీ కె. రామచంద్రశాస్త్రి, అధ్యక్షతన జరిగింది. సంఘానికిఅధ్యక్షుడుగా శ్రీ ఎ. వెంకటరత్నంను ఎన్నుకున్నారు. సంఘాన్ని ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం రిజిస్టరు చేయాలని నిర్ణయించారు. యస్. జి. టి. సంఘ భవన నిర్మాణానికి కేటాయించిన ఖాళీ ప్రదేశాన్ని వెంటనే సంఘానికి అప్పగించాలని జిల్లా కలెక్టరును కోరారు.

మధిర

మధిర పట్టణ సంస్థాగత్ధక్షులు శ్రీ వెదుకుపల్లి హనుమయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కందిమళ్ళ వెంకట రామారావు, శ్రీ నీలం సిద్ధారెడ్డి మేనెల రెండవ వారంలో రాష్ట్రప్రభుత్వ నీతి పాటుదల, విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు శ్రీ కె. వి. పరసింగరావు సుకలుసుకొని, మధిర, అశ్వారావుపేట, వైరా కేంద్రాలకు, పరిసరగ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ఏర్పాట్లు చేయవలసినదని కోరారు. వారి విజ్ఞప్తిని పాటు భూతితో పరిశీలించడానికి విద్యుచ్ఛక్తి శాఖామంత్రి హామీనిచ్చారు.

గొల్లపాలెం

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. వి. పి. పట్టాభిరామారావు మే 18 వ తేదీ సాయంకాలం తూర్పు గోదావరిజిల్లా గొల్లపాలెంగ్రామంలో పిఠాపురంలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ రేమెళ్ళ తిరుపతిరావు అధ్యక్షత వహించారు. స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పడ్డి వీరరాజా, సభ్యులు మంత్రికి స్వాగతం ఇచ్చారు.

ఉండ్రాజవరం

ఉండ్రాజవరం గ్రామ వైద్య సంఘం వారు తణుకుతాలూకా చిలకలపూడి గ్రామంలో మే 11 వ తేదీన, కామవరపుకోటలో 12 వ తేదీన, తీపర్రులో 14 వ తేదీన ఆరోగ్య ప్రచారసభలు ఏర్పాటు చేశారు. ఆ సభలలో పండిత గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ ప్రతిపాటి నరసప్రసాద్ రావు ఆరోగ్య సూత్రములగురించి ప్రసంగించారు. సంఘ కార్యదర్శి శ్రీ పి. వేంకటరావు కృష్ణమూర్తి సంఘంవారి కార్యకలాపాలు వివరించారు.

ఉండ్రాజవరం గ్రామ వైద్యసంఘ యాజమాన్యాన మే 16 వ తేదీన శ్రీ ఆముదాలపల్లి భాష్యం వైద్యశాలలో శ్రీ గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన వైజ్ఞానిక సమావేశం జరిగినది. ఆ అధ్యక్షులు ఆయుర్వేద సిద్ధాంతాలు, జీవాణువు శాస్త్రం గురించి ఉపన్యసించారు. శ్రీ ఆచంట లక్ష్మీపతి అధ్యక్షుడుగాఉన్న ఆయుర్వేద సంఘము, శ్రీ టి. సుబ్రాజు అధ్యక్షుడుగా ఉన్న హోమియో వైద్య సంఘము సమర్పించినవినేదికలు అమలుపరచుతూ వైద్యసంఘాలు, వైద్యుల రిజిస్ట్రేషన్, కళాశాల స్థాపన, పట్టభద్రాంతర శిక్షణ తరగతుల ప్రారంభము సత్వరమే చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది. కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. కృష్ణమూర్తి వందనాలు సమర్పించారు.

పాఠశాలల వార్షికోత్సవాలు

మందస

మందస, మే 17 శ్రీ రాజా శ్రీనివాస జూనియర్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఈరోజున ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ జి. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వరసింహారెడ్డి వార్షికులకుస్వాగతం చెప్పి వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ డబ్ల్యు. విశ్వేశ్వరరావు పాఠశాల చరిత్రను వివరించారు. ఆంధ్ర, ఉర్దూ భాషల ఉపాధ్యాయులు విద్యార్థులకు తగు సలహాలిచ్చారు.

విద్యార్థులు వినోద కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమానాలు లభించాయి. ఉపాధ్యాయుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం వందనసమర్పణం చేశారు.

పామిడి

పామిడి, మే 16: ఒకటవ వార్షిక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఈరోజున జిల్లాబోర్డు ప్రత్యేకాధికారి సలహాదారుడు శ్రీ ఎం. రెడ్డి అధ్యక్షతన జరిగింది.

విద్యార్థుల ప్రభాతభేరీతో కార్యక్రమం ప్రారంభమైంది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి. ఓబిరెడ్డి పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విద్యాశాఖాధికారి శ్రీ డి. కృష్ణస్వామినాయుడు బహుమతులు పంచిపెట్టారు. బాలబాలికలు వినోద కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ కె. వెంకటస్వామిశెట్టి వందన సమర్పణం చేశారు.

పాలకొండ

పాలకొండ, మే 16: భామినీపురం విధిలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఈ రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. సూర్యారావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. సూర్యారావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. సూర్యారావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. సాయంత్రం శ్రీ శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో త్రియాకులు అల్లిన సూర్యప్రకాశరావు లింగం జానాయణరావు, అల్లిన సత్యనారాయణ పట్నాయక్, ఎల్. కృష్ణమూర్తి, పి. జగన్నాథం ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడు వార్షిక నివేదిక సమర్పించారు. వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. బాలబాలికలు వినోద కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వి. సూర్యారావు వందనసమర్పణం చేశారు.

బందరు

జాతీయ కారనేషన్ హయ్యర్ ఎలిమెంటరీ బాలికాపాఠశాల 46 వార్షికోత్సవం యీనెల 16-వ శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగింది. శ్రీ రాయపాటి వెంకట వాసుదేవరావు కార్యదర్శి నివేదిక చదివారు.

వినోద ప్రదర్శనలు జరిగినవి. శ్రీమతి లీలా ప్రకాశరావు బహుమతులు పంచారు. అధ్యక్షులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎక్కువగా సహాయపడాలని కోరారు.

శ్రీ చల్లా వెంకటలక్ష్మీ నరసింహారావు వందన మర్పించారు. (స్వ. వి.)

చేటపాలెం

ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థి సంఘ 28-వ వార్షికోత్సవం యీ నెల 12-వ తేదీన శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్యశెట్టి అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. టి. శేషాచార్యులు ప్రార్థన గీతం గానంచేశారు. సంఘ కార్యదర్శి వార్షికనివేదిక సమర్పించారు. శ్రీ ఎస్. రామసుబ్బారావు సంఘ అభివృద్ధికి కొన్నిసూచనలు చేశారు. క్రీయుతులు సి. వెంకటరత్నంశెట్టి, కె. వెంకయ్య మొదలైనవారుకూడా ప్రసంగించారు. సాయంత్రం వ్యాపారవనభోజనం, అనంతరం శ్రీ జి. రాధాకృష్ణయ్యశెట్టి అధ్యక్షతన బహిరంగసభ జరిగాయి. శ్రీ ఎస్. శేషగిరిశర్మ ప్రార్థన చేశారు. శ్రీ బులుసు ఉమామహేశ్వరరావు విద్యార్థులు మంచి నడవడిని అలవరచుకోవలసిన అవశ్యకతను తెల్పారు. వివిధ నాటకపోటీలలో గెలుపొందిన వారికి సభాధ్యక్షుడు బహుమానాలు పంచిపెట్టారు.

మూరుపేరు

శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ 27 వ వార్షికోత్సవం మూరుపేరులో మే 12 తేదీన శ్రీ ఎస్. ఆదినారాయణ చౌదరి అధ్యక్షతన జరిగినది. శ్రీ యుతులు గోపరాజు శేంభరాజు, వెలుబలి వీరరాజు, కె. సీతారామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. సభ్యులచే వినోద ప్రదర్శనము జరిగినది. వివిధపోటీలలో గెలుపొందినవారికి శ్రీ కె. సీతారామమూర్తి బహుమతులు పంచిపెట్టారు.

వార్షికోత్సవ సభలో మొదటపూర్వ విద్యార్థులు క్రీయుతులు బ్యారంపూడి బసివిరెడ్డి, కోలాల రామిరెడ్డి, చిర్ల ధర్మారెడ్డిగారల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించడమైనది.

ఈ విడాదికి సంఘాధ్యక్షుడుగా శ్రీ చిర్ల జగిరెడ్డిని ఉపాధ్యక్షుడుగా శ్రీ కోలాల రామలింగారెడ్డిని కార్యదర్శిగా శ్రీ చేరం రామసుబ్బయ్యను, సహాయ కార్యదర్శిగా శ్రీ చేరం రామానుజయ్యను, సహాయ కార్యదర్శిగా శ్రీ పడాల ప్రహ్లాదరెడ్డిని ఎన్నుకొనడమైనది. సూ. వి.

క్రీడారంగం:

ఆగాఖాన్ హాకీ సెమిఫైనల్‌లో పశ్చిమ రైల్వే ప్రవేశం

బొంబాయి, మే 22: ఆగాఖాన్ 5 కప్ హాకీటూర్నమెంటులో పశ్చిమ రైల్వేజట్టు నేటి సాయంకాలం 2-1 స్కోరుతో ఢిల్లీ ఇండిపెండెంట్సు జట్టును ఓడించి సెమిఫైనల్‌లో ప్రవేశించారు. క్వార్టర్ ఫైనల్‌లో ఈ రెండు జట్లకు పోటీ జరగడం ఇది వాటిగల పర్యాయం. నేడు కూడా ఆటద్రామ అయ్యేస్థితి యేర్పడిన ఆఖరి నిమిషాలలో ఒలింపిక్ ఆటకాడు కిచన్‌లాల్ పెనాల్టీకార్నర్ ఆధారంగా గోలు చేసి పశ్చిమ రైల్వేకు గెలుపు చేకూర్చిపెట్టారు.

ఢిల్లీ ఇండిపెండెంట్సు తరపున హర్నామ్‌సింగు మొదటగోలు చేశారు. తరువాత 'పెనాల్టీ బుల్లీ'లో పశ్చిమ రయల్వే ఆటగాడు అంటోక్ అవలీలగా కమ్మారిని తప్పించుకుని గోలు చేశారు.

తరువాత క్వార్టర్ ఫైనల్‌లో మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు) జట్టుకూ బాగపూరు జింఖానా జట్టుకు మూడవ పర్యాయం జరిగినపోటీ తిరిగి డ్రా అయినది. ఉభయపక్షాల వారు రెండేసి గోల్సుచేశారు.

తరువాత క్వార్టర్ ఫైనల్‌లో మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు) జట్టుకూ బాగపూరు జింఖానా జట్టుకు మూడవ పర్యాయం జరిగినపోటీ తిరిగి డ్రా అయినది. ఉభయపక్షాల వారు రెండేసి గోల్సుచేశారు. బాగపూరుతరపున ఎల్. పీటర్స్, డి. సింగ్ చెరొక గోలుచేశారు. బెంగుళూరు జట్టు తరపున కృష్ణమూర్తి, లోగనాథన్ చెరొక గోలుచేశారు.

ఈ ఉభయపక్షాల వారికి రేపు తిరిగి పోటీ జరుగుతుంది.

యార్క్‌షైర్ 162 పరుగులకు అవుటు

రామదీన్ 47 పరుగులకు 6 వికెట్లు

షెఫీల్డ్, మే 23: వెస్టు ఇండియన్‌తో పోటీలో యార్క్‌షైర్ జట్టు ఈరోజున మొదటి ఇన్నింగ్సులో 162 పరుగులకు అవుటు అయ్యారు. యార్క్‌షైర్ తరపున క్లోజ్ 24, విల్సన్ 25, బాట్సన్ 11, సట్‌క్లిఫ్ 17, వార్డిల్ 64 పరుగులు చేశారు. వెస్టు ఇండీస్ బౌలర్లలో రామదీన్ 47 పరుగులకు 6 వికెట్లు,

ఆంధ్రకేసరి పంచభూతాల్లో కలిసిపోయినారు.

'బాబయ్యగారి కిక లేరు' అని ప్రకాశంగారి తమ్ముడు శ్రీరాములుగారి కుమార్తె శ్రీమతి సూర్యకుమారి దుఃఖించారు.

శ్రీ కళా వెంకట్రావు దేశాజీయ పతకపు పుష్పతర్పణం.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పుష్పగుచ్ఛం సమర్పణ.



ఆంధ్రకేసరి అంతిమయాత్ర.



తెలంగాణా కాంగ్రెసు తరపున శ్రీ కోట్లపు రెడ్డి శ్రద్ధాంజలి.



నిశ్శబ్దసంద్రంభావలో కనము.

తెన్నేటి ఆంధ్రమహాసభలో ఆంధ్రకేసరి స్మృతికి సంతాపం: పక్కన శ్రీ యస్. వి. రామమూర్తి అధ్యక్షత వహించారు. ప్రక్కన శ్రీ కె. ఇ. నిడి కూర్చొనుచున్నారు శ్రీ కళా వెంకట్రావు.

దేశానికి నెహ్రూ-ఆంధ్రులకు ప్రకాశం

చెన్నపురిసభలో ప్రశంస

మద్రాసు, మే 24: "ఆంధ్రజాతికి చేతనత్వంతల ఒక స్వరూపాన్ని తీర్చిదిద్దినట్టయితే అది ప్రకాశం జీవితమే అవుతుంది. పండిత నెహ్రూ యేరీతిగా భారతజాతి ఆదర్శమూర్తి అయివున్నారో, ఆవిధంగా శ్రీ ప్రకాశం ఆంధ్రజాతికి తేజోమూర్తి. అని శ్రీ శొంఠి వెంకటరామమూర్తి పంతులు నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్ర మహాసభలో ఆంధ్రకేసరికి జోహార్లు అర్పించారు.

శ్రీ రామమూర్తిపంతులు యింకా యిలా చెప్పారు.

"శ్రీ ప్రకాశం యావజ్జీవితం దేశసేవకే అంకితమొనర్చిన త్యాగధనులు. ఆంధ్రజాతికి ఆయన చేసిన అపారసేవా ప్రాభవం ఆంధ్రుల హృదయాల్లో చిరస్థాయిగా ఉండగలదు. అచంచలసాహసంతో ఆయన స్వాతంత్ర్యసమర సైనికుడుగా, తరువాత మంత్రిగా పనిచేశారు. శ్రీ ప్రకాశంగారిది సేవకు, కష్టాలకు, త్యాగానికి అంకితమైన జీవితం. ఆయన ఎంత మహోత్కృష్టవీరుడుగా ఉండేవారో ఆయన మనస్సుకూడా అంతే తేలికగా ఉండేది. ఇప్పుడు అనులులో ఉన్న సమాజవికాస కార్యక్రమం స్వరూపం మొదట ఆయన మనస్సులో ఉద్భవించినదే. పరిశ్రమాభివృద్ధి పెంచాలనీ, ఉత్పత్తి వినిమయదార్ల సహకారసంఘాలు ఏర్పాటుచేయాలనీ శ్రీ ప్రకాశం అదివరకే తలపెట్టారు. జమీందారీలరద్దు శాసనానికి ఆయన తీయారు చేసిన నివేదికే ప్రమాదమయినది. ఆయన స్మృతి ధృవతారగ రామరాజ్యస్థాపన లక్ష్యసిద్ధికి వెలుగుబాట చూపాలని కోరుతున్నాను."

జీవితకాలంలోనే లక్ష్యసిద్ధి

ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమితులైన శ్రీ వి. వి. గిరి శ్రీ ప్రకాశం మృతితో త్యాగమార్గం అవలంబించిన స్వాతంత్ర్య సమర మహోదయ మని ఆంధ్రదేశం కోల్పోయిందని అన్నారు. "ఆహారత్యాగబుద్ధితోను, ధైర్యసాహసాలతోను ఆంధ్ర రాష్ట్రసిద్ధికి స్వాతంత్ర్యసిద్ధికి పాటిలేని సేవచేసిన మహావ్యక్తి. ఆంధ్రలో రాజకీయాలుపుట్టినప్పటినుంచి శ్రీ ప్రకాశం పంతులుకు అత్యంత సన్నిహితమైన సంబంధం ఉన్నది. ఆయన తన జీవితంలోనే ఆంధ్రుల లక్ష్యసిద్ధిని చూచారు. శ్రీ ప్రకాశం ధీరోదాత్తుడు - ముందంజేగాని వెనకంజ అనేది ఆయనకు లేదు. ఇప్పటి సమాజవికాస కార్యక్రమానికి పంచాయితీలకు ఉత్పత్తి వినిమయదార్ల సహకారసంఘాలకు అన్నిటికి ప్రమాదులు వేసిన మహానాయకుడు. హృదయం అతి మంచిది. అతి దయ. కోపపరుడు దేశంవిషయమై, లీడరవిషయమై ఆయనమాదిరి సేవచేసినవారు మరొక్కరు లేరు. శ్రీ ప్రకాశం పలికించిన సేవాత్యాగాలజ్యోతి పీఠాటికి అరిపోకుండా చూచే బాధ్యత మన అందరిపైనా ఉన్నది" అని శ్రీ గిరి అన్నారు.

సమదృష్టిగల పరిపాలకుడు

అబ్దుల్ హమీద్ ఖాన్ శ్రీ ప్రకాశం మద్రాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సమదృష్టితో పరిపాలన సాగించారనీ అరాచక శక్తులను అణచి అల్పసంఖ్యాకులకు విశ్వాసం కలిగి లౌకిక శాంతిభద్రతలను రక్షించగలిగారని అన్నారు.

శ్రీ భాసాసుబ్బారావు మాట్లాడుతూ స్వరాజ్యపత్రిక నిర్వహణలో శ్రీ ప్రకాశం తమకిచ్చిన స్వాతంత్ర్యంవల్ల తమవంటివారు ధైర్యంతో వ్యక్తిగత అభిప్రాయాలను ప్రకటించగలరవయితలు అవటం జరిగిందని, ఆ మహానాయకుడు పత్రికా నిర్వహణలో కూడా శ్రద్ధ వహించేవారు ప్రజలతోనే సర్వదా సన్నిహిత సంబంధం కలుగజేసుకోటానికి ఎల్లపుడూ గ్రామాలలో పర్యటిస్తూ తచ్చేవారని అన్నారు. ఇతరులెవరైన ఆయన తప్పులను చూపెట్టి ఒప్పించటానికి సాహసించగలిగితే నిజంగా తన అభిప్రాయం తప్పని తోచినపుడు దానిని మార్చుకోటానికి ఆక్షేపించేవారుకారు.

శ్రీ జి. వి. కృష్ణానిధి, "స్వరాజ్య" పత్రికను శ్రీ ప్రకాశం నిర్వహించినపుడు ఆ కార్యాలయంలో యజమాని పనివారు అనే తారతమ్యభావాన్ని వారు యేమాత్రం పాటించలేదు. పత్రికానిర్వహణలో పనివారికి అంత స్వేచ్ఛ యిచ్చిన సామ్యం మరెక్కడా ప్రపంచంలో ఉండదని ఆయన అన్నారు.

శ్రీ లింగరాజు శ్రీ ప్రకాశం సామాన్యజనులను అతివాత్సల్యంతో ప్రేమించిన ఘనుడని అన్నారు.

శ్రీ ఎ. ఆర్. వి. ఆచార్ శ్రీ ప్రకాశంవంటి మహావ్యక్తిని త్యాగధనుణ్ణి ఎన్నితరాలు గడచినా చూడబోమని ఆయన అడుగు జాడలలో మనమంతా ఎల్లపుడు నడవడమే ఆయనకు చిరస్థాయి అయిన స్మారక చిహ్నమని అన్నారు.

శ్రీ వార్ల వెంకటేశ్వరరావు శ్రీ పంతులుగారి ఉదారస్వభావం మహోన్నతమైనదని ఆయనజీవితచరిత్రవల్ల ఆయన జీవితాంశములన్నీ బహుదక్కగా తెలియగలవని అన్నారు.

శ్రీ కే. రామకోటేశ్వరరావు, "స్వరాజ్య" అనే పేరుతో హైదరాబాదులో ఒక ఆంగ్ల దినపత్రిక నడపింపగలిగితే అది శ్రీ ప్రకాశంగారికి ఉత్తమ స్మారకం కాగలదని సూచించారు.

శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య శ్రీ ప్రకాశం గొప్పతనాన్ని ధీరోదాత్తతను త్యాగశీలతనుగురించి ప్రశంసించారు.

శ్రీ టి. యస్. శర్మ వందనసమర్పణం చేశారు.

గంటల పంచాంగం

శ్రీ హేవిలంబి సం॥ వైశాఖ బ॥ ఏకాదశి
1957 సం॥ మే 25 శనివారం
బ॥ ఏకాదశి 17-26 ఉ॥ 5-37
వర్జ్యం 18-31 ల 20-14 కు.
బ॥ ద్వాదశి మే 26 ఆదివారం
అ॥ ద్వాదశి 18-17 రేత 7-30
వర్జ్యం రా 4-34 ల

ఆంధ్రపత్రిక
ఒకటవ తేదీ యందరించిన
వరవరక ఉత్సవమును తన మనవంబున కగు రా
కొరంతకు నవనేయనునికి
కరాయులను వరమదర్శ కళముంకెల్లన్
(మహాకారకము)
హేవిలంబి సం॥ వైశాఖ బ॥ ఏకాదశి
శనివారం

రైల్వేల అభివృద్ధి

ప్రయాణికుల రైళ్లల్లో రద్దీ తగ్గించడంకంటె సరకుల, వస్తువుల సత్వర రవాణాకు ఎక్కువ సదుపాయాలు కల్పించడము ముఖ్యము, అవసరము అని రైల్వేమంత్రి శ్రీ జగ్జీవనరామ్ అంటున్నారు. ద్వితీయ ప్రణాళిక సఫలం కావడము హెచ్చుగా సరుకుల సత్వర రవాణాపై ఆధారపడి వున్నదని రైల్వేమంత్రి విశ్వాసము. సరుకుల సత్వర రవాణాకు ఎక్కువ సదుపాయాలు కల్పించడం అవసరమే. ప్రణాళిక సఫలం కావడానికేగాక ధరల పెరుగుదలను అరికట్టడానికి కూడా సరుకుల, వస్తువుల రవాణా విషయంలో ప్రభుత్వము శ్రద్ధవహింపవలసి వుంటుంది. ప్రయాణికులు ఏమైపోయినా సరుకు సక్రమంగా, సత్వరంగా రవాణా అవుతూ వుంటేచాలుఅనేవాదాన్ని అంగీకరించడం కష్టం. ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి అదనపు రైళ్లను నడపడం సాధ్యంగాక పోవచ్చును. రద్దీని తగ్గించడానికి ఇతర మార్గాలున్నవేమో విచారించాలి. ప్రయాణికుల రద్దీనిగురించి కొంత పరిశీలన జరగడం అవసరం. ఏయే ప్రాంతాల్లో, ఏ వేళల రద్దీ వుంటుందో విచారించి సరియైన నిర్ణయాలకు రాకలిగిన రద్దీని కొంతవరకు తగ్గింపవచ్చును. సరాసరి రైళ్లను ఎక్కువ చేయవలసిన అవసరం వుండదు. రద్దీ ఎక్కువగా వుంటున్న స్టేషన్ల మధ్య 'జనతా' రైళ్లను నడపవచ్చును. ప్రయాణికులకు టికెట్లు ఇవ్వడంలో ఒక పద్ధతిని ఒక విధానాన్ని ప్రవేశపెట్టవచ్చును. ఇప్పటివరకు ఇతరగతుల విషయంలోనే రద్దీకి అవకాశం లేకుండా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు ఫలప్రదం అవుతున్నవి. మూడవతరగతి ప్రయాణికుల విషయంలో దూరాన్ని బట్టి ప్రయాణికులను విభజించి వేరువేరు పెట్టెలను ఏర్పాటుచేయడం మించి ఏమీ జరుగడంలేదు. ప్రయాణికుల ఇబ్బందులు ఎలా వున్నా, మూడవ తరగతి ప్రయాణికుల నుంచి వీలైనంత ఎక్కువ డబ్బు రాబట్టడమే రైల్వేశాఖ విధానంగా కన్పిస్తున్నది. ఇప్పుడు చార్జీలు పెంచడంవల్ల మూడవతరగతిలో రద్దీ మరి ఎక్కువ అయ్యే ప్రమాదం వున్నది. మిగిలిన సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవరకూ ఈ సమస్య పరిష్కారం ఆగవచ్చునని రైల్వేమంత్రి అభిప్రాయముతో ఏకీభవింపలేము.

ఇక కొత్తమార్గాలను వేయడంగురించి రైల్వేమంత్రి తెలిపిన విషయాలు చాలా నిరుత్సాహకరంగా వున్నవి. ప్రణాళికాసంఘంఅవసరమైన డబ్బును మంజూరుచేసే పక్షములో కొత్త మార్గాల పరిశీలనకార్యక్రమాలను కొనసాగింపగలమని రైల్వేమంత్రి చెప్పారు. ఎక్కువ డబ్బును ప్రణాళికా సంఘము మంజూరుచేసే అవకాశములేదని వారే సూచించారు. కాబట్టి కొత్తమార్గాల దర్యాప్తుకూడా ద్వితీయ ప్రణాళికాకాలంలో జరిగే అవకాశం లేదని స్పష్టమౌతున్నది.

సరుకుల రవాణాకుగాని, ప్రజల ప్రయాణానికిగాని ఎక్కువగా రైళ్లపై ఆధారపడ్డం వాంఛనీయం కాదని, లాభంలేదని రైల్వేమంత్రి ప్రసంగంవల్ల స్పష్టమౌతున్నది. రైలుచార్జీల హెచ్చింపువల్ల వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాలకు ఇవ్వదలిచినట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు. రాష్ట్రాలు ఈ డబ్బును రహదారుల అభివృద్ధికి, రాకపోకల సౌకర్యాలను వృద్ధిచేయడానికి, రోడ్డురవాణాను జాతీయం చేయడానికే వినియోగించేటట్లు చూడాలి.

రైల్వే కార్యాలయాలకు 'తాహతుకు' మించి భవనాలను కట్టించే పథకాన్ని ఆపుచేసినట్లు రైల్వేమంత్రి ప్రకటించారు. ఇందుకు వారిని అభినందింపవలసియున్నది. రైల్వేల ప్రతిష్ఠ భవనాలపై ఆధారపడలేదు. రైల్వే పరిపాలనలో పరహితంగా, కట్టుదిట్టంగా, ప్రజాహితమే లక్ష్యంగా సాగితే రైల్వేల ప్రతిష్ఠ పెరుగుతుంది. శ్రీ జగ్జీవనరామ్ కనీసం ఈ విషయంలోనైనా ప్రత్యేకశ్రద్ధ తీసుకొని సంవత్సరాని కొకవారంరోజులు ప్రదర్శిత మవుతున్న 'సౌజన్యం' సంవత్సరం అంతా ప్రదర్శిత మయ్యేటట్లు, రైళ్లు సకాలంలో గమ్యస్థానం చేరేటట్లు చూస్తారని ఆశిస్తున్నాము.

నెహ్రూ-కిషి సమాలోచనలు

నేడు 80 నిమిషాలపాటు

న్యూఢిల్లీ, మే 24: భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, జపాను ప్రధాన మంత్రి శ్రీ కిషి, నేడు తిరిగి తమ సమాలోచనలను ప్రారంభించారు. పార్లమెంటు భవనంలో శ్రీ నెహ్రూ గది లో ఇది సరిగా 11 గంటలకు ప్రారంభమై, 11-80 కి ముగిసాయి.

ఈ సమాలోచనలలో జపాను తరపున ఢిల్లీలో జపానురాయబారిగూడా పాల్గొన్నారు. భారతదేశం తరపున, విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవన్ పిళ్లే, విదేశాంగ కార్యదర్శి శ్రీ దత్, పాల్గొన్నారు. వీరుగాక జపాను ప్రధానమంత్రి దుభాషీగూడా ఈ సమాలోచనల సందర్భంలో వున్నారు.

శ్రీ కిషి, శ్రీ నెహ్రూను కలుసుకోడానికి వచ్చిన, తొలి నిముషాలలో శ్రీ కృష్ణమీనన్‌గూడాఅక్కడ వున్నారు. శ్రీ నెహ్రూ, ఆయన్ను శ్రీ కిషికి పరిచయం చేశారు. శ్రీ మీనన్ ఆ తరువాత వెళ్ళిపోయారు.

ఈ సమాలోచనలు అసలు పది గంటలకే ప్రారంభం కావలసింది గాని, జపాను ప్రధానమంత్రి కార్యక్రమం అప్పటికి పూర్తి కావలసియున్నందుకు 11 గంటలకు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు శ్రీ కిషి ఉపరాష్ట్రపతిని కలుసుకున్నారు. ఆతర్వాత శ్రీకృష్ణమాచారిని, శ్రీ మొరార్జీని చూచారు. డాక్టర్ రాధాకృష్ణన్‌తో 40 నిముషాల పాటు, శ్రీ కృష్ణమాచారి, శ్రీ మొరార్జీలతో ఒక గంటపాటు గడిపారు.

ఈ కార్యక్రమం అంతా ముగిసి, పార్లమెంటు భవనానికి వచ్చేసరికి 10-50 అయింది. వెంటనే ఆయన, పత్రికా పతి శ్రీ అవంతరాయనం అయ్యంగారిని చూచి, మర్యాద నడిపారు. తరువాత ప్రధానమంత్రికలుసుకున్నారు.

నిన్న సాయంత్రం ఈఇద్దరు ఒక గంటసేపు మాట్లాడుకున్నారు. నేటి ఈ సమాలోచనలు గూడా ముగిసిన అనంతరం, సమస్త ప్రకటన వెలువడుతుంది.

ఆయుధ విసర్జన సమాలోచనలు

అమెరికా అధ్యక్షుని సింహావలోకనం

వాషింగ్టన్, మే 23: ఆయుధ విసర్జనపై రష్యాతో ఇంత వరకూ జరిగిన సమాలోచనలో సింహావలోకనం చెయ్యాడానికి, ఏప్రిల్ 30 న రష్యా ప్రతిపాదించిన వైమానిక పరిశీలన గూర్చి సమగ్రంగా పరిశీలించడానికి, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇవాళ అమెరికా రక్షణ మండలిని సమావేశపరిచారు.

నిర్మూలన సమితి ఆయుధ విసర్జన ఉపసంఘం సమావేశము న్యూయార్కులో గా అమెరికా కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు చేస్తుందిట.

ఇవాళ సాయంకాలం అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి శ్రీ హెరాల్డ్ స్టాసెన్, విదేశాంగ మంత్రి శ్రీ డలెస్ సెనేట్ ఆయుధ విసర్జన ఉపసంఘాన్ని కలుసుకున్నారు.

ఉపసంఘ సమావేశం వాయిదా పడవచ్చు

లండన్, మే 23: సమితి ఆయుధ విసర్జన ఉపసంఘం మొదట అనుకున్న ప్రకారం మే 27 తేదీని కాక తరువాత ఎప్పుడో జరుగుతుందని ఈ ఉపసంఘానికి సంబంధించినవారు చెప్పుతున్నారు.

ఉపసంఘ సభ్యులు తమ తమ ప్రభుత్వాలతో సంప్రదింపుల కోసం మే 17 తేదీన సమావేశం ఆపుచేసి ఎవరి దేశాలకు వారు వెళ్ళిపోయారు.

కొద్ది దూరాలకు రైలుచార్జీ పెరగదు

(1 వ పుట తరువాయి)

నియమించిన సంఘం ఇక మూడు వాలను సెలల్లో నివేదిక సమర్పిస్తుందని, ఒక సంవత్సరం లోపున, శిఫార్సులు అమలు చేయడం ప్రారంభమవుతుందని చెప్పారు. "చిన్న ఉద్యోగంలో చేరిన వాడు కూడా, పెద్ద ఉద్యోగానికి పోయే అవకాశం ఉండాలి. నేను తంతిరిపాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆ శాఖలో యీ అవకాశం కల్పించాను" అన్నారు

నిమ్న జాతులకు, గిరిజనులకు ఆంగ్లో ఇండియన్లకు రైల్వే ఉద్యోగాలలో ప్రాతినిధ్యం సంగతి చెబుతూ ఒక్కొక్కప్పుడు అధికారులు, పెద్ద ఉద్యోగాలకు అర్హులైన వారు నిమ్న జాతులువారు గిరిజనులు దొరకడం లేదని చెప్పి బాహాటిస్తున్నారు. ఈ విషయం పరిశీలించి ఖచ్చితమైన చర్య తీసుకొంటాను. శ్రీ ప్రాంతో అంతోనిని పిలిపించి ఆంగ్లో ఇండియన్ల ఇబ్బందులేవో తెలుసుకొంటాను. ఆంగ్లో ఇండియన్లకు రైల్వే ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం ఉండాలనే నా ఉద్దేశ్యం" అని రైల్వే మంత్రి అన్నారు.

పొదుపు అవసరం

పూర్వం రక్షణ శాఖలో మంత్రిగా పని చేసిన శ్రీ మహావీరత్యాగి రైల్వే పరిపాలనలో ఎక్కువ పొదుపు కోసం ప్రయత్నించాలని, రైల్వే మంత్రి ఇందుకు పూనుకుంటే, కొన్ని కోట్ల రూపాయలు అదా అవుతాయని చర్చ సందర్భంలో సూచించారు.

డా॥ జి. ఎస్. మెల్కొట్టే (కాం. మైసూరు) తన ప్రాంతంలో రైల్వే సౌకర్యాలు ఎక్కువ చేయాలన్నారు.

మాల్వుండ్ శైక (కాం. పంజాబు): రైళ్లలో రెండో తరగతులుండాలి అన్నారు.

డా॥ కె. అచ్చమాంబ(కాం.ఆంధ్ర) ప్రమాదాలు జరగకుండా, వంతెనలకు ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరారు. శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్, (కాం. మద్రాసు), కొద్దిదూరపు ప్రయాణాలు చేసే, గ్రామీణ వ్యాపారులకు, వాణ్యాల కోర్టులకు చార్జీల హెచ్చింపు లేకుండా చేయాలన్నారు.

శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ (స్వ. బొంబాయి) మహబూబ్‌నగర్ రైలు ప్రమాదానికి కారకులయిన వారిని శిక్షించకుండా వదలివేయడానికి ప్రభుత్వాన్ని విమర్శించారు.

భద్రాద్రి విశాఖ రైలుమార్గం

శ్రీ పిరన్న పటాల్ (కాం.ఆంధ్ర) తెలుగులో మాట్లాడుతూ, భద్రాచలం విశాఖపట్టణంమధ్య రైలుమార్గం వేయించాలని అడిగారు.

శ్రీ పురుషోత్తమదాస్ పటేల్ (స్వ బొంబాయి) రైలుచార్జీలపైఆర్థికమంత్రి పన్ను ఎందుకు వేశారు. ఈ డబ్బు రైల్వేలకు పడుతుందా లేదా అని ప్రశ్నించారు.

శ్రీ టి. వి. విఠల్‌రావు (కమ్యూ. ఆంధ్ర) కొత్త రైల్వేస్టేషన్ల దేశ్పాటుకు ప్రాముఖ్యం ఇవ్వాలన్నారు.

శ్రీ వి. కె. కంజె (స్వ.బొంబాయి) ఉత్తరాదిన, పశ్చిమాదిన రైలుమార్గభాగ్యాల విషయం, పరిశీలించడానికి రెండు సంఘాలను వేయాలని సూచించారు.

శ్రీ హేంద్ర బహాదూర్ సింగ్ (కాం. బీహార్) రైల్వే ఉద్యోగాలకు వచ్చే వారిని ఎంచుకొనడంలో పక్షపాతం, బంధుప్రీతి కనిపిస్తోందన్నారు.

తర్వాత రైల్వేమంత్రి సమాధానము ఇచ్చిన తరువాత సమావేశం రేపటికి వాయిదా పడింది.

ఆంధ్ర తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల విలీనీకరణ

అధ్యక్షులు తగు చర్యలు జరపాలని ఆంధ్ర సంఘ కార్యవర్గ తీర్మానం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

అనంతపురం, మే 24: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుసంఘంలో విలీనం కావడానికి అంగీకరిస్తూ తీర్మానించినందుకు హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసుసంఘాన్ని అభినందిస్తూ, ఈఉభయప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు విలీనంకావడానికి అంగీకరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకవర్గం నిన్న ఇక్కడ తీర్మానించారు. ఇందుకుగాను సత్వరమే తగు చర్యలు అరపమని ఈ ఉభయప్రదేశ్ కాంగ్రెసుసంఘాల అధ్యక్షులను కార్యవర్గం అభ్యర్థించారు. ప్రదేశ్ కాంగ్రెసుసంఘ కార్యవర్గ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

తూర్పు పశ్చిమ కృష్ణాజిల్లాల కాంగ్రెసు సంఘాలు విలీనంచేసే ప్రతిపాదనను, అదనాని, ఆబూరుతాలూకా కాంగ్రెసు సంఘాలను కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘానికి అనుబంధంగా చేసే ప్రతిపాదనను, రాయదుర్గం తాలూకా కాంగ్రెసు సంఘాన్ని అనంతపురం తాలూకా కాంగ్రెసు సంఘానికి అనుబంధంగాచేసే ప్రతిపాదనను కార్యవర్గం ఆమోదించారు. అయితే ఆయాజిల్లాసంఘాలకు కొత్తగా సభ్యులను ఎన్నుకొన్నతరువాతనే ఈ ప్రతిపాదనలు అమలులోనికి రావాలనికూడా కార్యవర్గం నిర్ణయించారు. జిల్లాకాంగ్రెసు సంఘాలకు అక్టోబరులోగా ఎన్నికలు జరుగుతవి.

సమావేశంలో కార్యవర సభ్యులు శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, కళా వెంకటరావు, మండలి వెంకటకృష్ణారావు, పి. బసిరెడ్డి, పి. రంగారెడ్డి, అంకిరెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేకాహ్వానంమీద హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. సంగీతమరెడ్డి శ్రీయుతులు కౌసు బ్రహ్మానందరెడ్డి, ఎస్. బి. పి. పట్టాభి రామారావు, బి. బసవరాజు, డి. సంజీవయ్య, పి. తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

వెనుకపడిన తరగతులవారి మహాసభలు ఏర్పాటుచేసి ఆయా తరగతులవారి సహాయసహకారాలు కాంగ్రెసుకులభ్యం అయ్యేటట్లు చేయడంకోసం ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి అనుబంధంగా వెనుకపడిన తరగతులవారి సంఘాలు స్థాపించడానికిగాను పదిమంది సభ్యులతో కార్యవర్గం ఒకఉపసంఘం నియమించారు.

సబ్ ఇన్‌స్పెక్టరు హత్యానేరం

ముద్దాయిలు నిర్దోషులని హైకోర్టు తీర్పు

హైదరాబాదు, మే 23: కర్నూలు జిల్లాలో సబ్ ఇన్‌స్పెక్టరుగాపనిచేస్తున్న శ్రీ వి. బూథర్‌ను 1955 డిశంబరులో చంపారన్న నేరానికి, ముద్దాయిలు కోడూరు తిమ్మారెడ్డి, యం. మానుమయ్యలకు కర్నూలుజిల్లా సెషన్స్ న్యాయమూర్తి విధించిన మరణశిక్షను, జి, నాగన్న, తిమ్మారెడ్డి (పైనుదహరించిన తిమ్మారెడ్డి కుమారుడు)లకు విధించిన యావజ్జీవ శిక్షను, హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పి. సత్యనారాయణరాజు, శ్రీ యస్. కుమారయ్య నేడు రద్దుచేస్తూ తీర్పునిచ్చారు. విరిపై చేసిన ఆరోపణలకు తగిన ప్రత్యక్ష సాక్ష్యంగాని, పరిస్థితులదృష్ట్యా నమ్మదగిన సాక్ష్యంగాని ఏదీ కనుపించలేదని వీరు అభిప్రాయపడ్డారు.

ఈ హత్యానేరంఘటన జరగాన పల్లెకు సంబంధించినది. తమ వ్యక్తిగతశత్రువులకు ఈ పోలీసు ఉద్యోగి ముద్దరు ఇస్తున్నాడన్న అనుమానంపై ముద్దాయిలు యీ దురంతం జరిపారని నేరారోపకులు తెచ్చిన అభియోగం ఋజువుకాలేదు.

భారత దేశానికి జపాన్ ప్రధాని రాక

న్యూఢిల్లీ, మే 23: జపాన్ ప్రధాన మంత్రి శ్రీ నొబుసుకే కిషీ యీ మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు. ఈయన రెండురోజులపాటు రాజధానిలో ఉంటారు.

రేపు ఎర్రకోటవద్ద పౌరసన్మానం జరుగుతుంది.

మే 26 ఆగ్రావెళ్లి అక్కడనుంచి ఆ మధ్యాహ్నమే కరాచీ వెడతారు.

జూన్ 10 న శ్రీగిరి ప్రమాణస్వీకారం

మద్రాసు, మే 23: ఉత్తరప్రదేశ్ గవర్నరుగా శ్రీ వి. వి. గిరి జూన్ 10 వ పదవీప్రమాణం స్వీకరిస్తారని తెలిసింది.

గిరి మే 31వ బయలుదేరి, త్రోవలో బరంపురం, కలకత్తాలలో ఆగి, 9 వ తేదీకి లక్నో చేరుతారు.

ప్రభుత్వానికి పొదుపు తెలియాలి

ఊరికే ఖర్చుపెట్టవద్దని సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 23: ప్రభుత్వ పరిపాలనలో దుబారాను అరికట్టి, వ్యయాన్ని పొదుపు చేయాలని యివాళ రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ జరిగినప్పుడు చాలామంది సభ్యులు హెచ్చరించారు.

శ్రీమతి కృష్ణకుమారి (కాంగ్రెస్-మధ్యప్రదేశ్), పార్లమెంటుకపోటింగ్ యంత్రాన్ని కొనవలసిన అవసరం ఏమంత వచ్చింది.

శ్రీ అమోలక్ చంద్ (కాం.-ఉత్తర ప్రదేశ్): ఊరికే ఖర్చుపెట్టటం మాని ప్రభుత్వం, పొదుపును అలవరచుకోవాలి. రేడియో లైసెన్సు రుసుమును తగ్గించాలి.

శ్రీ బి. దాస్: (కాం.-ఒరిస్సా) ధన సంపాదనకు మార్గాలు ఆలోచించకుండానే, ప్రణాళికా సంఘం వివిధ వస్తు ఉత్పత్తుల లక్ష్యాలను నిర్ణయించుకుంటూ పోయింది.

శ్రీ హెచ్. బి. త్రిపాఠీ (కాం.-ఉత్తర ప్రదేశ్) మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కర్పలతిక్కాడ వ్యవహారంగా తయారైంది. అలా కాకుండా వ్యవసాయాభివృద్ధికి ఎక్కువ శ్రద్ధాసక్తులతో కృషిచేయాలి.

శ్రీమతి అనిస్ కిద్వాయ్ (కాం.-ఉత్తరప్రదేశ్) మద్యపాన నిషేధానికి బదులు మద్యాలమీద హెచ్చుగా పన్ను విధించాలి. ఖాద్య తైలాలపై పన్ను వేయకుండా మినహాయించాలి.

శ్రీ యస్. పి. కరయాలర్ (కాం. మద్రాసు) ఎక్కువ ఉపయోగంలేని పథకాలను ప్రస్తుతానికి నిలిపివేస్తూ, ప్రణాళికను సవరించాలి.

శ్రీ టి. కె. యమ్. విల్సన్: (కాం. ఆంధ్ర) కొత్త పన్నుల ద్వారా ఆహార ధాన్యాల ధరలను అదుపుచేయటం సాధ్యమైతే యిని ప్రజలకు అంత భారంగా ఉండదు.

శ్రీ డి. పి. పాటర్ (కాం. బొంబాయి) క్రీడలకు ఎక్కువ ప్రోత్సాహం యివ్వాలి.

పితూరీల పరిశీలనకు కొత్తమంత్రి

శ్రీ యస్. పి. భార్గవ (కాం.-ఉత్తర ప్రదేశ్): ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల ఔదాసీన్యాన్ని తొలగించేందుకు వీలుగా పితూరీల పరిశీలనకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించాలి.

శ్రీ యస్. యస్. యన్. శాక్యా: (కాం.-ఉత్తర ప్రదేశ్) అగ్గిపెట్టెలమీద విధించిన హెచ్చింపు సుంకాన్ని రద్దుచేయాలి.

డాక్టర్ అనూప్‌సింగ్ (కాం.-పంజాబ్): ప్రభుత్వ వ్యయాలను పరిశీలించి పొదుపు విషయంలో తగు సూచనలు చేసేందుకు ఒక సంఘాన్ని నియమించాలి. కుటుంబ నియంత్రణం పట్ల యింతోధిక శ్రద్ధాసక్తులను ప్రదర్శించటం అవసరము.

కృష్ణా బారేజి నిర్మాణం

నీటిపారుదలశాఖ మంత్రి సరసింగరావు పరిశీలన

విజయవాడ, మే 24: ఇక్కడ నిర్మాణంలోవున్న కృష్ణా బారేజిని ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదలశాఖమంత్రి శ్రీ జె. వి. సరసింగరావు ఈరోజున పరిశీలించారు. శ్రీ సరసింగరావు నేటివుదయం ఇక్కడికి వచ్చారు.

కృష్ణాబారేజి నిర్మాణానికి అధికారం వహిస్తున్న ఆదనపుచీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. సరసింహారావు మంత్రికి బారేజి చూపి నిర్మాణ కార్యక్రమం ఎంతవరకు కొనసాగినది వివరించారు. ఈ బారేజినిర్మాణం యీ యేడాది డిశంబరునెలకు సమాప్తం కావలసి ఉన్నది.

280 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న ఈ బారేజి ప్రణాళికలో రోడ్డువంతెన, రెగ్యులేటర్ కలసి ఉన్నవి. నిర్మాణం పూర్తి అయిన తరవాత అదనంగా మరి ఒక లక్ష ఎకరాల భూమి పారుదలకి వస్తుంది. ప్రస్తుతం ఆనకట్టక్రింద 11 లక్షల ఎకరాలభూమి సాగు అవుతున్నది.

మంత్రి శ్రీ సరసింగరావు బుడమేరు మళ్ళింపుకాలువ నిర్మాణంపని కూడా పరిశీలించారు. ఈ ప్రణాళిక అమలులోకి వస్తే బుడమేరు నీరు కృష్ణానదిలోనికి మరలించడం జరుగుతుంది. ప్రతియేడాది బుడమేరు వరదలలో మునిగిపోతున్న వేలకొలది ఎకరాల భూమిని మునిగిపోకుండా కాపాడడం కూడా సాధ్యంకావచ్చు.

పాయంకాలం ఏర్పాటు విద్యుత్ కేంద్రము, సుందాల పవర్ స్టేషన్ తర్వాత, మంత్రి శ్రీ సరసింగరావు రేపు ఉదయం ఇక్కడినుంచి హైదరాబాదుకు వస్తున్నారు.

ఇజ్రేల్‌పై సిరియా పిర్యాదు!

భద్రతామండలి చర్చ వాయిదా

న్యూయార్కు, మే 23: ఇజ్రేల్ తన పరిహద్దులో నిస్సైనిక ప్రాంతంలో ఒక చోట వంతెన నిర్మించి యుద్ధనిరామ సంధిని అతిక్రమించిందని సిరియా చేసిన ఫిర్యాదుపై, భద్రతామండలి ఇవాళ సమావేశమై, ఉభయపక్షాల వాదాలను విని, మంగళవారానికి వాయిదాపడింది.

హ్యూలే సరస్సువద్ద చిత్తడినేల అంతటినీ మూగాజీగా మార్చడానికి ఇజ్రేల్ ఒక పథకం అమలుజరుపుతున్నది. సరస్సువద్దకు రెండు కాలువలు త్రవ్వినట్లయితే అందులోని నీరంతటినీ వ్యవసాయానికి వినియోగించవచ్చు. ఇందుకు డ్రెడ్జర్లు మొదలైనవానిని, పంపడానికి నిస్సైనిక ప్రాంతంలో ఒకచోటనుంచి ఇజ్రేల్ ఒక వంతెన నిర్మించింది.

పాలస్తీనా విభజనపూర్వం సమితి సూచించిన పథకంప్రకారం ఇజ్రేల్ పరిహద్దులు నిర్ణయమైనపక్షంలో ఈ పథకం సాగిందడానికి ఇజ్రేల్‌కు వీలు లేదనీ, సాగిస్తే, అది అరబ్బులకు నష్టంఅనీ మొదటినుంచీ అరబ్ రాజ్యాలు వాదిస్తూనేఉన్నాయి. ఇజ్రేల్ అరబ్‌రాజ్యాలతో సఖ్యత సాధించి ఈపథకాన్ని అమలుజరిపితే, అందరికీ ప్రయోజనం కలుగుతుందని పూర్వం సమితి అభిప్రాయపడింది. కాని ఇజ్రేల్ తలపెట్టిన పథకంవల్ల సరస్సుశీఘ్రంతా ఇజ్రేల్‌కే వినియోగమౌతుందని అరబ్‌రాజ్యాల వాదం. పైగా ఈపథకం అమలులో నిస్సైనిక ప్రాంతంకూడా కొంత వినియోగపడవలసివస్తుంది. అరబ్ అభ్యంతరాలను పెడచెవినిపెట్టి ఇజ్రేల్ నిస్సైనిక ప్రాంతంలో ఒకవంతెననిర్మించి పథకం కొనసాగిస్తోంది.

ఇప్పుడు సిరియా ఈవంతెననిర్మాణం నిస్సైనిక ప్రాంతంలో జరిగినందువల్ల, ఇది యుద్ధవిరామ సంధిని అతిక్రమించడమే అంటూ భద్రతామండలికి ఫిర్యాదు తెచ్చింది.

ఇవాళ మండలి సమావేశమైనప్పుడు సిరియా ప్రతినిధి శ్రీ రఫీక్ అసాతిమ ఫిర్యాదును వివరించి, ఈక్రిందివర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు:

నిస్సైనిక ప్రాంతాలకు సంబంధించిన యుద్ధవిరామసంధిలో విధించబడిన నియమాలను అతిక్రమించినందుకు ఇజ్రేల్‌ను ఖండించాలి.

నిస్సైనిక ప్రాంతంనుంచి అరబ్ జాతీయులను పంపివేసే విషయంలో 1951 మండలి తీర్మానాన్ని పదేపదే అతిక్రమిస్తున్నందుకు ఇజ్రేల్‌ను ఖండించాలి.

సమితిసైనిక పర్యవేక్షకులు, మిశ్రమ విరామ సంఘం ప్రత్యేకాధికారాలను పునర్నిర్వచించాలి.

నిస్సైనిక ప్రాంతంలోసమితిపరిశీలకులకు స్వేచ్ఛగా రాకపోకలకు వదుపాయం ఇవ్వవలసిందే అని స్పష్టపరచాలి.

నిస్సైనిక ప్రాంతం ప్రత్యేకస్థితి నిమిత్తం నొక్కిచెప్పుతూ, అక్కడ ఇజ్రేల్ పాతిన మందుగనులను తొలగింపచెయ్యాలి. నిస్సైనిక ప్రాంతంనుంచి ఇజ్రేల్ పోలీసులను ఉపసంహరింపచెయ్యాలి.

నిస్సైనిక ప్రాంతంనుంచి బెర్లగొట్టిన అరబ్ జాతీయులను తిరిగి రానివ్వాలి.

నిస్సైనిక ప్రాంతంలో ఇజ్రేల్ నిర్మించిన వంతెనను కంటనే పడగొట్టాలి.

విరామ పర్యవేక్షకసంఘఅధ్యక్షుడు కల్నల్ పీరీ ఈసందర్భంలో సమర్పించిన నివేదికలో, వంతెనను సైనికచర్యలకుకాకుండా ఆర్థికావసరాలకుఇజ్రేల్ నిర్మించింది అంటూ సమర్థించినందుకు శ్రీ పీరీని శ్రీ ఆసా విమర్శించారు. సైనికంగా వినియోగపడితే ఈ వంతెన ఇజ్రేల్‌కు అవకాశమైనా ప్రయోజనం కలుగుతుందనీ, అరబ్ రాజ్యాలకు నష్టమనీ కల్నల్ పీరీ ఒప్పుకుంటూనే, ఇది సైనికావసరాలకు ఇజ్రేల్ వినియోగించదు అంటూ ఇజ్రేల్ తరపున సమర్థించడం అక్రమంఅని శ్రీ ఆసా అన్నారు.

ఇజ్రేల్ మొదటినుంచీ నిస్సైనిక ప్రాంతాలను ఏవో పాకులు చెప్పుతూ తమ సైనికావసరాలకు వాడుకుంటున్నదని శ్రీ ఆసా ఆరోపించారు.

సిరియా ఆరోపణకు జవాబిస్తూ, ఇజ్రేల్ ప్రతినిధి శ్రీ కిడ్రాన్, ఇది వాస్తవానికి ఇజ్రేల్ ఫిర్యాదు కాదన్నారు. ఇది పరిశీలకసంఘాధ్యక్షునిలో సిరియా పెట్టుకున్న పేచీ మాత్రమే అన్నారు.

హ్యూలేప్రాంతపు ఈప్రాంతంఅంతటికీ ప్రయోజనకరమైనదని 1951 లోనే భద్రతామండలి అభిప్రాయపడిందనే సంగతిని శ్రీ కిడ్రాన్ గుర్తుకు తెచ్చారు.

నిర్మించిన వంతెన సమీపంలో మందుగనులన్నిటినీ తొలగించారని శ్రీ కిడ్రాన్ మండలికి తెలియపరిచారు.

సమితి పరిశీలకులకాకపోకలస్వేచ్ఛను ఇజ్రేల్ అరికట్టలేదు, అరికట్టదు అన్నారు.

ఉభయుల వాదాలూ పరిశీలించడానికి మండలి సభ్యులకు వ్యవధి ఇవ్వడంకోసం అధ్యక్షులు సమావేశాన్ని మంగళవారానికి వాయిదావేశారు.

ముద్రణ యంత్రాల తయారీ

న్యూఢిల్లీ, మే 23. ముద్రణాలయాల తయారీకి యిందులో వీలైనంత కర్మాగారాన్ని స్థాపించేది లేదని పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ మనుభాయ్ షా రాజ్యసభలో చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షా నిషేధం

రాజ్యసభలో అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, మే 24: ఒప్పందం కుదుర్చుకుని కాని, అది లేకపోయినా ఎవరంతటవారే స్వయంగా ఉపక్రమించి రష్యా, అమెరికా, బ్రిటన్‌లు అణ్వస్త్రపరీక్షలను మానివెయ్యడం అవసరం అని భారత ప్రభుత్వం అభిప్రాయాన్ని, దేశరక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ రాజ్యసభలో ఒక అనధికార తీర్మానంపై ప్రసంగిస్తు వివరించారు.

అణ్వస్త్ర పరీక్షలను ఎలా మానివేయాలో నిర్ణయించడానికి అగ్రరాజ్యాలను సమావేశపరచాలని భారతప్రభుత్వానికి సూచిస్తూ శ్రీ గోవిందరెడ్డి (కాంగ్రెస్-మద్రాసు) ఒక తీర్మానం ప్రతిపాదించారు.

దీనికి శ్రీ కృష్ణమీనన్ రెండు సవరణలు ప్రతిపాదించారు.

అణ్వస్త్రాల సమస్య ప్రస్తుతం విశ్వరాజ్యసమితి పరిశీలనలో ఉన్నందువల్ల, భారతదేశం మరో సమావేశం జరిపించడం ఉచితంకాదని చెపుతూ శ్రీ మీనన్ ఈ సమావేశం సూచనకు సంబంధించిన మాటలు తొలగించాలని

ప్రజాసౌకర్యాలకోసం రాబడి పెంచుకోవాలి

నంద్యాల పురపాలకులకు రాష్ట్ర ప్రభుత్వ సలహా

హైదరాబాదు, మే 22: "పట్టణంలో ఇంకా దుమ్ములేవని రోడ్లను ఎక్కువ చేయాలి; పురపాలక సంస్థకు భవనాలు నిర్మించుకోవాలి; పారిశుద్ధ్యాన్ని కాపాడేసి, ప్రజలకు ఇతోధిక సౌకర్యాలు సమకూర్చాలి. మురుగు పారుదల పథకం నీటి సరఫరా పథకం అమలుజరపాల్సి వుంది. ఈ పనులన్నింటికి తద్వారా పట్టణ సమగ్రాభివృద్ధి సాధించడానికి పురపాలక సంఘం ఆదాయం పెంచుకొనే మార్గాలన్నీ అన్వేషించి తగినంతడబ్బు సేకరించుకోవాలి" అని 55-56 సంవత్సరపు నంద్యాల పరిపాలన నివేదికను సమీక్షిస్తూ, పురపాలక సంఘానికి ప్రభుత్వం సలహా ఇచ్చింది.

పట్టణ పరిపాలనలో, పథ్యులు ఎక్కువ శ్రద్ధతీసుకొని, సమావేశాలకు ఇకనుంచి ఎక్కువమంది క్రమంగా హాజరు కావాలని ప్రభుత్వం హెచ్చరించింది.

సమీక్షలో యీ దిగువ విషయాలన్నాయి: "పట్టణంలో యింతమటుకు సిమెంటురోడ్లు వేయని సందులన్నింటికి సిమెంటు రోడ్లు వేసేందుకు ఒక కార్యక్రమం తయారుచేయాలి. వీధులను పరిశుభ్రపరచే తీరు ఉండాల్సినంత బాగాలేదు. కార్యవరణ సంఘ సభ్యులు ఆడపా తడపా, వీధులను అక్కడక్కడగా తనఖీచేస్తూ, వీధులపరిశుభ్రత పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. మొత్తంమీద, రోడ్ల పరిస్థితి తగినంత బాగా లేదు."

"డ్రోగ్ విద్యుచ్ఛక్తి లభించిందిగాబట్టి, ఇప్పటికి, సమూలాల వీధిదీపాలకు బదులు విద్యుద్దీపాలు వేయాలి. ఇలా చేసినట్లయితే, దీపాలపై ఖర్చు తగ్గవచ్చు. పట్టణంలో ముఖ్యమయిన కూడలి స్థలాలలో, మెర్క్యురీ దీపాలు ఎక్కువ వేయాలి. ఎక్కువ రేడియో పెట్లు యేర్పాటు చేయాలి."

"విచారణలో పున్న అక్రమణలన్నింటినీ-యిని ఎక్కువగా ఉన్నవి గాబట్టి-యీ ఆర్థిక సంవత్సరం పూర్తిఅయ్యేలోపుగా పరిష్కరించడానికి, కమీషనర్ గట్టి చర్యలు తీసుకోవాలి."

"జిల్లా కలెక్టరు సూచించినట్లు, పట్టణంలో నిర్బంధ విద్యాబోధన పథకాన్ని అమలు జరపడానికి చర్యలు తీసుకోవాలి. ఐది ఈడుగల పిల్లలందరిని బడులలో చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులవద్దకు వెళ్ళి వచ్చేప్పటికి వలసినదిగా ఉపాధ్యాయులను ఆదేశించాలి."

"పట్టణంలో పురపాలక సంఘం నిర్వహిస్తున్న 18 ప్రాథమిక పాఠశాలలలోనూ, 10 పాఠశాలలు అద్దె ఇళ్ళలో ఉన్నాయి. వీటికి స్వంతి భవనాలు నిర్మించేందుకు పురపాలక సంఘము ప్రయత్నించాలి."

'పురపాలక సంఘం నిర్వహిస్తున్న ఒక ఉన్నతపాఠశాలలోనూ, బోధనా సామర్థ్యం పెంచేందుకు అవసరమైన కృషి చేయాలి.

'పురుళ్లన్నింటికి నిపుణులైన మంత్రసానుల సహాయం లభించేట్లు చూడాలి. జననాల సంఖ్య కొద్దిగా తగ్గింది. కలరా మరణాల సంఖ్య బాగా పెరిగింది. ఆరోగ్య సిబ్బంది వ్యాధుల నివారణకు, తగినంతగా పనిచేసేట్లు చూడాలి'

'ఇళ్ల యజమానులు, తమ ఇళ్లకు పాయఖానాలను యేర్పాటు చేసుకొనేట్లు చేయాలి. అవసరమైతే సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తరువు జారీచేసింది. ఈ సంఘం తొమ్మిదిసంస్థల వ్యవహారాలను పరిశీలిస్తున్నది.

ఈ సంఘం తమ దత్యాప్రకు అవసరమైన సాక్ష్యాన్ని సేకరించవచ్చునని, అయితే 1956 మార్చి 31-వ తేదీలోపలి పత్రాలను మాత్రమే ఈ దత్యాప్ర సంఘం తెప్పించుకోవలసి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

అభివృద్ధి పనులలో ముందడుగు

మంత్రి బసవరాజు వివరణ

అనంతపురం, మే 22: జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో అంతర్భాగంగా భారతదేశం నిర్వహిస్తున్నంత పెద్ద ఎత్తున మరియే ఇతరదేశం సమాజ వికాసపనులను అమలు జరపటం లేదని రాష్ట్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ వి. బసవరాజు ఈరోజు మధ్యాహ్నం కలెక్టరు కార్యాయంలో జరిగిన జిల్లా అభివృద్ధి ప్రణాళికా సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కలెక్టరు శ్రీ కొండలరావు జిల్లాలో ఇంతవరకూ నిర్వహించిన అభివృద్ధి పనులను వివరించి అనేక సందర్భాలలో మొదట అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధిని సాధించగలిగామనీ, ఈవిషయంలో జిల్లా రాష్ట్ర మంత్రివర్గాన ప్రథమస్థానం ఆక్రమించ గలదనీ తెల్పారు.

మంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: "భారతదేశం ఒక ఒక విశిష్ట పంథాలో నడిచి స్వాతంత్ర్యాన్ని సంపాదించింది. ఇప్పుడు ఆదే విధానాన్ని అవలంభించి ఆర్థిక, సాంఘిక, విద్యావిషయిక అభివృద్ధిని సాధించబోతోంది."

"ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రజలప్రణాళిక. దీన్ని విజయవంతంగా అమలు జరిపగలిగితేనే దేశ భవిష్యత్తానికి, ప్రజల క్షేమానికి సరైన పునాదులు వేయగలుగుతాం. అందువల్ల ప్రజలంతా ఉద్యోగుల తో సహకరించి ప్రణాళిక నిర్విఘ్నంగా కొనసాగే మార్గం చూడాలి. ఒకవేళ ఏ కారణంచేతనైనా ప్రణాళిక అమలు కుంటుపడితే అందుకు ప్రజలే బాధ్యులని అనవలసి ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించి ప్రజలు అవసరమైతే ఎలాంటి త్యాగానికైనా పనుదియరాదని విజ్ఞప్తి చేస్తున్నాను."

"అభివృద్ధి పనులను నిర్వహిస్తున్న ఉద్యోగులు, అనధికార సభ్యులుఅనే భేదం లేకుండా ప్రణాళికను, దాన్ని అమలు జరుపవలసిన విధానాన్ని సవ్యంగా అర్థంచేసుకున్నట్లు కనుపించలేదు. అటు ఉద్యోగులకు, ఇటు ప్రజలకు మధ్య అన్యోన్య సహకార సంబంధాలు నెలకొల్పేందుకు ప్రత్యేక సిబ్బంది ఉండటం అవసరమని నేను భావిస్తున్నాను. దేశం చెప్పుకోతగ్గ అభివృద్ధిని సాధించిం తరువాత సమాజ వికాసం కార్యక్రమాలను పూర్తిగా ప్రజలకు అప్పగించవచ్చు. అభివృద్ధి సంఘాలకు అనధికార సభ్యులనే అధ్యక్షులుగా నియమించటం మంచిది. ప్రతి అభివృద్ధి కేంద్రంక్రింద ఆదర్శగ్రామంగా ఒక గ్రామాన్ని అభివృద్ధిపరచటం అవసరం."

శ్రీయుతులు వారాయణప్పశెట్టి, రామచంద్రం, రామచంద్రారెడ్డి, సుబ్బారావు, వెంకటనారాయణప్ప ప్రభృతులు ప్రణాళిక విజయానికి అనేకసూచనలు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగకరంగాఉంటే రోడ్లను బాగుచేయించటం, ఏగ్రామంఅభివృద్ధికి రు 10,000 మించి మంజూరు చేయరాదనే నియమాన్ని రద్దుపరచటం, భావుల త్రవ్వకానికి లోగడయిచ్చినట్లుగా ధనసహాయం చేయటం, వ్యవసాయానికి పనికివచ్చే సూత్రులను క్రొత్తరకం పరికరాలతో మరింతలోతుగా త్రవ్వించటం మొదలైనపనులు చేయించాలని వీరు కోరారు.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరిప్రకాశం పంతులు మరణానికి సంతాపసూచనగా సభికులు రెండు నిమిషాలు మౌనం వహించి, తదుపరి పానభూతి తీర్మానాన్ని ఆమోదించారు. (స్వ. వి.)

విశాఖజిల్లా పోలిస్టు కార్యకర్తలు

జిల్లాబోర్డు ఎన్నికలలో పాల్గొనాలని నిర్ణయం

విజయనగరం, మే 17: ఈ మాసం జరుగనున్న జిల్లాబోర్డు ఎన్నికలలో అన్ని నియోజకవర్గాలనుంచీ తమ పక్షం పోటీ చెయ్యాలని జిల్లాలోని పోలిస్టు కార్యకర్తలు 16 వ తేదీన శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పోలిస్టుపక్షం నిర్వహిస్తున్న సత్యాగ్రహ ఉద్యమాన్ని సమావేశంలో సమర్థించారు. జిల్లా పోలిస్టుపక్ష మహాసభను త్వరలో డొంకాడ గ్రామంలో ఏర్పాటు చెయ్యాలనీ, కార్యకర్తలు శక్తివంచనలేకుండా కృషిచేసి ఎక్కువ మందిని పార్టీలో చేర్పించాలనీ కూడా తీర్మానించారు.

భద్రాద్రి పడవప్రమాద విచారణ సమాప్తి

జూన్ మొదటివారంలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక

హైదరాబాదు, మే 22: భద్రాచలం పడవ ప్రమాద విచారణ సంఘంవారు ఇవాళ తొలి పాత్యుసేకరణ పూర్తి చేశారు. 27 తేదీన సమావేశమై సేకరించిన పాత్యాన్ని చర్చించి, నివేదిక రచనకు ఉపక్రమిస్తారు. జూన్ మొదటి వారంలో, వారు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని తెలుస్తోంది.

అనకట్టవద్ద నీటిమట్టం

ధవళేశ్వరం డివిజన్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఆర్. శివసుబ్రహ్మణ్యం, తమ పాత్యంలో ఇలా చెప్పారు.

"భద్రాచలం పడవ ప్రమాదానికి మందు కొన్ని రోజులనుంచి దుమ్ము గూడెం ఆనకట్టపైనుంచి నీరు ప్రవహిస్తోంది. ఆనకట్టపై నీరు ప్రవహించి నప్పుడు క్రింద తలుపులు తెరచి ఉన్నాయా, లేదా అన్న ప్రశ్న కు అవకాశము లేదు. నీరు ఆనకట్టపై పరకు ప్రవహించకపోతే, తలుపులు తెరవడం వల్ల ప్రవహించిన నీటి మొత్తములో కొద్దిగా లేదా ఉండేది. పడవ వారికి ఉపయోగకరముగా ఉండడం కోసము, తలుపులు తెరిపించారన్న ప్రశ్నకు తలుపులు తెరచి ఉన్నాయని నేను చిన్న పడవ అక్కడికి తెలుగువారు ఎన్నుకోవడంవల్ల ఆప్రాంతాలమీద తెలుగువారికి గల హక్కు నిరూపణ అవసరమే కాకుండా ఆ వివాదప్రాంతాలు మద్రాసురాష్ట్రంలో ఉండితీగవనికూడా అనటానికి యిది నిదర్శనం అవుతుంది.

హోసూరుతాలూకా తెలుగుప్రాంతమని వేపనపల్లి ఫిర్కా తెలుగుప్రదేశం కాదని యిదివరకు అభిప్రాయాలు తెలిపిన మద్రాసు మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు శ్రీ కామరాజ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ భక్తవత్సలం ప్రభృతులవాదానికాధారమైనదని యీఎన్నికనిరూపించినది. ప్రజాభిప్రాయసూత్రాలబట్టి ప్రకటితమైన యీప్రజాభిప్రాయంతీర్పును మద్రాసు ప్రభుత్వంగాని యింకెవరేగాని ఒప్పకోకపోవటానికి యేమాత్రం ఆధారం లేదు. ఈ ప్రాంతంలోగల తమిళీతరులలో నూటికి రుగురు మాత్రమే తమిళభాషను అర్థంచేసుకోగల స్థితిలో ఉండగా ఆ ప్రాంతాన్ని తమిళరాష్ట్రంలో యేవిధంగా ఉంచుకోగలరు? అట్టి అల్పసంఖ్యాకులభాషా వసరాల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగంలో యేమైనా పూచీలు అవసరంకాదా? ఈప్రాంతాలందలి తెలుగుప్రజలకు ప్రభుత్వానికి మధ్యయే స్థాయిలోను సంబంధం లేదు. జాతీయ వికాసపథకాల నిర్వాహకులు గ్రామసేవకులు తెలుగు తెలియనివారుఅవడంవల్ల అప్రాంతీయులకు వారు యేవిధమైనసేవచేయలేక పోతున్నారు. తమకు తెలుగుతెలియనికారణమున కొందరు గ్రామసేవకులు దీర్ఘకాల సెలవుమీద వెళ్లినే ఉద్దేశాన్నికూడా తెలిపారు. ఇట్టిపరిస్థితిలో గ్రామాభివృద్ధిసేవకులు యేవిధంగా అభివృద్ధిని సాధించ గలరు.

1951 జనాభా సంఖ్యల మేరకు తిరుత్తణిప్రాంతంలోనితమిళులలోఅధిక సంఖ్యాకులు తెలుగు అర్థంచేసుకోగలిగారు. అయితే యిక్కడి తమిళీతరులలో అదే లెక్క ప్రకారం నూటికి రుమందికి మాత్రమే తమిళం తెలుసు. అందుచేత యిట్టిప్రాంతాన్ని మద్రాసు రాష్ట్రంలో ఉంచుకోవాలనడం యేమాత్రం సమంజసం కాదు.

తమిళ ఉత్తరసరిహద్దు సంఘం వారు ఆంధ్ర ప్రభుత్వం వివాద ప్రాంతాలలో పంచాయతీలకు తిరుచ్చి రేడియో వివరాదని నిషేధాజ్ఞ వెలువరించినదని ఆక్షేపిస్తున్నారు. ఈ తెలుగు వివాద ప్రాంతాలలో యీలాంటి రేడియోలకు పట్టినగతి యేమని గ్రామణీకి తెలుపాలి తిరుచ్చిరప్ప యితర సేవకులు వివరాదని ప్రభుత్వం యిక్కడ కూడా ఉత్తరువు వేసి ఉన్నది. ఈవిషయమై సేలంజిల్లా కలెక్టరుకులాక్షీ పెట్టుకొన్న మా ప్రయోజనం లేకున్నది. ఈహోసూరు వేపనపల్లి ఫిర్కా ప్రాంతాలలో తెలుగువారికి సామాన్య అవసరాలను కూడా ప్రభుత్వం గమనించడం లేదు. అలా ఉండగా తిరుత్తణిలో తమిళ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఆంధ్ర ప్రభుత్వం యివ్వలేదని తమిళ ఉత్తర సరిహద్దు సంఘంకనుక పదుట వ్యాయమే కాని దాదాపు 1200 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల ప్రాంతానికి ఒక సీటిల్ కోర్టును గాని, ప్రభుత్వ అనుపత్రికనుగాని మద్రాసు ప్రభుత్వం పెట్టలేదు. భూమి తనఖా బ్యాంకు, ఉపాధ్యాయుల శిక్షణ పాఠశాల, గ్రామాలకు మంచి రహదారులు, నీటివసరుల పదుపాయాలు కూడా లేవు. ఇక్కడి అడవులనుంచే మద్రాసు ప్రభుత్వానికి 7 నుంచి 10 లక్షల దాకా వరుమానం ప్రతి సంవత్సరం వస్తుంది. దానిలో దశాంశభాగమైనా యీ ప్రాంతాల అభివృద్ధికై వినియోగపడటం లేదు. అలా ఉన్నా యీ ప్రాంతాలు ఆంధ్రలో చేరటానికి మద్రాసు ప్రభుత్వం సమ్మతించటం లేదు.

ఆంధ్ర మద్రాసు ఎల్లల తగాయిదా శీఘ్రగతిని పరిష్కారం కావాలంటే హోసూరు వేపనపల్లి ఫిర్కాల మీద హక్కును వదులుకోమని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అలా చేయకపోతే యీ సమస్య పరిష్కారం కావడం కష్టం."

హరిజనవాడల అభివృద్ధి

పంచాయతీలకు సంజీవయ్య విజ్ఞప్తి

శ్రీకాకుళం, మే 20: పాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ సంజీవయ్య నిన్న చెక్కలిలో ప్రసంగిస్తూ హరిజనవాడలను పరిశుభ్రంగా వుంచి తమ పనులు కల్పించడం పంచాయతీ విధులలో ముఖ్యమైనదని, వీట్లవిధిలో కనుపించినచెత్తా చెదారంమురుగునీరుతొలగించి పరిశుభ్రం చేయకపోతే, ఇందువల్ల బాధ్యులైనవారిపై ప్రభుత్వం చర్య తీసుకోక తప్పదని హెచ్చరించారు. శ్రీ కొండి హర్షన్న అధ్యక్షత వహించారు.

శ్రీ కర్మిక కైదారిదాసు ఇటీవలి అగ్నిప్రమాదంలో నష్టపడిన వారికి వెంటనే సహాయం చేయాలని, సహాయానికి అనర్హులని తోచినవారికి కనీసం ఋణం మంజూరుచేయాలని పనుకబడిన జాతుల జాబితాలో పట్టణ కులస్థులను కూడా చేర్చాలని ఒక కార్మికపాఠశాల నెలకొల్పాలని కోరారు.

కాధికులపట్ల మంత్రి పానుగంటి తెలియబరుస్తూ సంఘీయుల కోర్కెలు సాధ్యమైనంతవరకు నెరవేరగలవని చెప్పారు.

ముఖ్యమంత్రి చిత్రపటావిష్కరణ

జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చిత్రపటాన్ని శ్రీ సంజీవయ్య ఆవిష్కరిస్తూ శ్రీ సంజీవరెడ్డి త్యాగాలు, దేశభక్తి, గాంధేయ సిద్ధాంతాలపట్ల వారి భక్తివిశ్వాసాలు ప్రశంసించారు. వివిధపదవులలో వారు చూపిన ప్రతిభావిశేషాలను కొనియాడారు.

శ్రీ వల్లా నరసింహం మాట్లాడుతూ జిల్లా కాంగ్రెసుకు యీ స్వంత భవనం నేకరించడానికి రు 12 వేలయిందని రు 8 వేలు చెల్లించామని, ఇంకా రు 9 వేలకు అభిమానులు, కాంగ్రెసు పెద్దలు తోడ్పడాలని కోరారు.

శ్రీ బుకపాలు అత్మనాదాసు మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి కృషివల్లనే కాంగ్రెసు తిరిగి ఆంధ్రలో ఇంత శక్తివంతంగా రూపొందగలిగిందన్నారు. సుస్థిర కాంగ్రెసు ప్రభుత్వ స్థాపనకు కూడా వారి దీక్షయే కారణమన్నారు. (స్వ. వి.)

మంత్రుల పర్యటనలు

హైదరాబాదు, మే 23: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఈ ఉదయం తాండూరు వెళ్ళారు. వారు ఈరాత్రి మహాబాద్ చేరారు. 24-వ తేదీన ఎల్లంపల్లి చేవెల్లకు వెళ్తారు. అక్కడనుంచి 26-వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

అర్థికమంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి కొందలో 24-వ తేదీని వెజవాడకు పయనమై అక్కడనుంచి మానికొండకు వెడతారు. 25-వ తేదీని వెజవాడకు తిరిగివచ్చి వాణిజ్యపన్ను ఉద్యోగుల కార్యాలయాలను చూస్తారు. మధ్యాహ్నం కృష్ణా పుష్కర సంఘంతో చర్చలు జరుపుతారు. 26-వ తేదీ ఉదయం కొందరుపెళ్ళి జిల్లా కలెక్టరు కార్యాలయం జిల్లాబోర్డు కార్యాలయాలను చూస్తారు. 27-వ తేదీ వారు గుంటూరు వెడతారు. అక్కడనుంచి పరిటేపల్లి వెళ్ళి మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్రిబ్యాంకు శాఖ ప్రారంభోత్సవం జరుపుతారు.

సాయంత్రం రాజమహేంద్రం జాతీయ వికాస అభివృద్ధికేంద్రంలో మూడు గ్రామాలను దర్శిస్తారు. రాత్రికి గుంటూరుచేరి 28 ఉదయం కారులో బయలుదేరి మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరతారు.

తిరుపతిలో నాటకపోటీలు

జులై మొదటివారంలో ప్రారంభం

తిరుపతి, మే 21: శ్రీ వెంకటేశ్వర నాట్యకళాపరిషత్తుఆధ్వర్యాన జులై నెల మొదటివారంలో నాటకపోటీలు జరుగుతాయనీ, పోటీలలో రాష్ట్రంలోని ఏ నాటక సమాజమైనా పాల్గొనవచ్చునని పరిషత్తు సంయుక్తకార్యదర్శి శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

పోటీలలో పాల్గొనదలచే సంస్థలు వచ్చేనెల 15 వ తేదీలోగా అభ్యర్థి పత్రాలను పంపాలనీ, ప్రదర్శన జరిగే రోజున అయాసంస్థల తరఫున వచ్చే వారికి ఉచిత భోజనవసతులు ఏర్పాటు చేయగలమనీ శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు. వివరాలు దిగువ చిరునామాకు వ్రాసి తెలిసికోవచ్చు. (శ్రీ పి. నాగేశం, సంయుక్తకార్యదర్శి, శ్రీ వెంకటేశ్వర నాట్యకళాసమితి, తిరుపతి.) (స్వ. వి.)

అమెరికా నిపుణుని రాక

తేదీల మార్పు

హైదరాబాదు, మే 23: లోగడ ప్రకటించినట్లు జూన్ 14 వ తేదీనవస్తారని జూన్ 12 వ తేదీన రాక్‌ఫెల్లర్ ధర్మసంస్థకు చెందిన వైద్యనిపుణుడు డాక్టరు కె. ఆర్. మెక్‌గిబన్ ఇక్కడికి వస్తారు. జూన్ 14 దాకా ఇక్కడ ఉంటారు.

ఇప్పూరువద్ద గోదావరి ప్రాజెక్టు

1,000 చతురపు మైళ్ల ప్రాంతం మునిగి పోవచ్చు

భద్రాచలం, మే 23: ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో ఉన్న ఇప్పూరువద్ద రామపాదసాగరం ప్రాజెక్టు నిర్మించినట్లయితే భద్రాచలం సబ్‌డివిజన్‌లోనూ తెలంగాణాలో కొన్ని తాలూకాలలోను దాదాపు 1,000 చతురపుమైళ్ళ వైశాల్యం కలిగిన ప్రాంతం మునిగిపోవచ్చునని భారత ప్రభుత్వ సర్వేశాఖ అధికారి ఒకరు ఈ రోజున చెప్పారు.

గోదావరి నదిపై డామ్ నిర్మించడానికి రెండు ప్రదేశాలు అనుకూలమైనవని లోగడ సూచించడంజరిగినది. ఒకటి ఇప్పూరువద్ద, రెండవది పోచంపాడువద్ద ఈ ప్రదేశాలు నిమ్నాశాల సహాయంతో సర్వేచేయడానికి ఎనిమిది లక్షలరూపాయల ఖర్చుఅవుతుంది. ఈ సర్వే 1958 వ సంవత్సరాంతానికి సమాప్తం అవుతుందని కూడా ఆ అధికారి చెప్పారు.

రామపాదసాగరంప్రాజెక్టుఇప్పూరువద్ద నిర్మించడానికి నిర్ణయం జరిగితే పక్షంలో భద్రాచలం పట్టణము, భద్రాచలంవద్ద గోదావరినదిపై నిర్మించదలచుకొన్న వంతెన కూడా మునిగిపోతాయని ఆ అధికారి చెప్పారు. అయితే శ్రీరామునికోవెలయం మాత్రం మునిగిపోయే ప్రమాదం లేదు.

ప్రస్తుతం పొగ్గగనులకు త్రవ్వకాలు తోటపల్లిగ్రామంలో జరుగుతున్నవి. ఆ గ్రామము, సిమెంటు తయారుకు ఉపయోగించే బిలువ అయిన కంకర లభించే ప్రదేశము కూడా మునిగిపోతవి.

జిమాబందికి హాజరు కారాదు

చంద్రగిరి తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

తిరుపతి, మే 20: చంద్రగిరి తాలూకా గ్రామోద్యోగి సంఘ సభ్యులు ఈరోజున శ్రీ కె. వెంకటనరసింహులునాయుడు అధ్యక్షతన సమావేశమై జమాబందిపనులకు హాజరు కారాదని నిర్ణయించుకున్నారు.

రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం కోరినప్రకారం తమపరిస్థితులను అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగుచర్యలు తీసుకోనిపక్షాన తాము తమఉద్యోగాలకు రాజీనామాలు దాఖలు చేయవలసివస్తుందని సమావేశంలో స్పష్టంచేశారు.

ఈతీర్మానాలను వివరిస్తూతాలూకా గ్రామోద్యోగి సంఘం రాయలసీమ సంఘంద్వారా జిల్లాకలెక్టరుకు లేఖ పంపింది. (స్వ. వి.)

వేతనాలు పెంచమని విజ్ఞప్తి

గుడివాడ, మే 20: కృష్ణా జిల్లా పంచాయతి ఉద్యోగుల మహాసభ మే 18 వ తేదీని స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శ్రీ అనిసింగరాజు జయరామారావు అధ్యక్షతన జరిగినది.

మొదటిగ్రేడ్, రెండవగ్రేడ్ పంచాయతీల హెడ్ గుమాస్తాలకు అప్పర్ డివిజన్ గుమాస్తాలతో సమానంగాను, ఇతర పంచాయతి గుమాస్తాలకు లోవర్ డివిజన్ గుమాస్తాలతో సమానంగాను, అటెండర్లకు, బిల్లు కలెక్టర్లకు రు 35-2-65 స్కేలులోను వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానించడ మయినది.

జిల్లా సంఘ తృతీయ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించమని రాష్ట్ర ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను ఆహ్వానించడానికి కూడా మహాసభలో తీర్మానించడమైనది.

ఈ సమావేశానికి జిల్లా సంఘాధ్యక్షులుగా శ్రీ పెద్దపోలు శ్రీ రామమూర్తి, కార్యదర్శిగా శ్రీ లక్కరాజు వెంకటకృష్ణారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ చాకర్ల మూడి రామకోటయ్య ఎన్నికైనారు. (స్వ. వి.)

భూమిపై వ్యక్తుల యాజమాన్యం

పోవాలని జయప్రకాశ్ ఉద్ఘాటన

వెంకటగిరి, మే 21:—సర్వోదయ ప్రచారం నిమిత్తం ఆంధ్రలో పర్యటిస్తున్న శ్రీ జయప్రకాశనారాయణ యీనెల 18 ఉదయం గూడూరు వెడుతూ ఇక్కడ రహదారి బంగళాలో కాస్సేపు విశ్రమించారు. కావలి పట్టణ ప్రముఖులు శ్రీ పి. వెంకటస్వామి రెడ్డి, ఎ. కృష్ణయ్య, శ్రీ పి. రామకృష్ణయ్య ప్రభృతులు పాల్గొనగలిగారు.

శ్రీ జయప్రకాశ్ తమ కృతజ్ఞతలు పల్లడిస్తూ గ్రామదాన కార్యక్రమం ఉన్నతస్థాయి పందుకున్నదన్నారు. ఇక్కడ లభించిన 8800 ఎకరాలు భూమిలేని పేదలకు పంచినపుడు తమ ఉద్యమం పూర్తికం కాగలదన్నారు. స్వరాజ్యం గ్రామరాజ్యంగా మారాలన్న బాపూజీ ఆశయం నెరవేరేందుకు అందరు కృషిచేయాలని కోరారు. భూములపై వ్యక్తుల యాజమాన్యం నశించి అది సమిష్టిపరమైనపుడే సర్వోదయ సిద్ధాంతం విజయం పొందినట్లు భావించాలని చెప్పారు. (స్వ. వి.)

మరణశిక్షల రద్దు

పంతప్రకటనపై నంబూద్రిపాద్ వ్యాఖ్య

తిరువేంద్రం, మే 23: మరణశిక్షలను రద్దుచేసేందుకు రాష్ట్రప్రభుత్వానికి గల అధికారంపై కేరళీయాంగమంత్రి పండిత పంత్ లోక్‌సభలో నిన్న ఒక ప్రకటన చేశారు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యమ్. శంకరనంబూద్రిపాద్ ఈ అంశంపై మాట్లాడుతూ, శ్రీ పంత్ వ్యాఖ్యానం సరిఅయినదే, కేవలం ప్రశ్నించేహక్కును తాము అడ్డుపెట్టుకున్నామని తెలియజేశారు.

ఈ విషయంలో రాష్ట్రపతి నిర్ణయం శిరసావహించి అనుకూలంగా లేనప్పుడు రాష్ట్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ, అప్పుడు యీ అంశాన్ని సుప్రీంకోర్టుకు నివేదించటంజరుగవచ్చునని వివరించారు.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

29-5-57 బుధవారం | 60 పేజీలు వెల 25 నయాపైసలు

ఈ సంచికలో:

పన్నులు! పన్నులు!!
—బడ్జెట్ వ్యాసం

★

కొడైకెనాల్ [సచిత్రవ్యాసం]
—క్రొవ్విడి లక్ష్మన్న

★

బావా మరదలు [హాస్య వ్యాసం]
—మొక్కపాటి నరసింహశాస్త్రి.

★

పురాణ ప్రభావం	[ఏకాంకిక]	పి. వి. మోహన్.
దివ్య దీపకళిక	[ప్రాచీన గాథ]	పి. గణపతిశాస్త్రి.
ఆసంప్రేక్ష్య కారిత్వము		పంచతంత్రం బొమ్మల వీరియర్.
ఏకలవ్యుడు	[కథ]	ముల్లపూడి వెంకటరమణ.
రంగని అంతరంగం	[కథ]	కె. ఆర్. యమ్. శాస్త్రి.
బడుగు టపా		ఉత్తరాల కిరీక.
నా ప్రేయసి	[కథ]	"శ్రీ అమరాత్మ"
ఇల్లు అద్దెకు ఇవ్వబడును	[కథ]	గోవాడ సత్యనారాయణ.
కథ; వ్యథ	[కథ]	తీగవరపు రామకృష్ణప్రసాద్.
ఆడ బిడ్డలు	[పనికొలోలం]	పని నిర్మల్ల ప్రభావతి.
పాప సంసారం	[,,]	కపకపల్లి శాస్త్రి.
గృహవైద్యం	[,,]	డి. భాస్కరమ్మ.
మనుష మనసు	[కథ]	"కన్నపాలెం"
తగిన శాస్తి	[కథ]	యస్. వి. రామారావు.
రెయిన్ మేకర్	[సినిమా]	చలనచిత్ర కథ.

1920-లో మొదటిది

కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు



... మరి యిప్పటికీ

1957 లోనూ మిక్కిలి శ్రేష్ఠమైనది

1920 లో అఖిలభారత కాంగ్రెస్ అర్థిక రంగంలో స్వయంకృషి వద్దతిని నిర్దేశించింది.

ఈ సందర్భానుసారం, గోద్రెజ్ భారత దేశానికి ఆ సంవత్సరమందే కూరగాయల నూనె టాయిలెట్ సబ్బులలో మొదటిదగు వెం. 1 సబ్బును, సమర్పించింది. సంవత్సరాల తరబడిగా పొందిన కొత్త పరిశోధనలు, ఆధునిక యంత్రములు మరియు ఎక్కువ అనుభవము, ఇతర గోద్రెజ్ సబ్బులతో పాటు దీనిని వృద్ధి చెందింప జేసినవి.

ఈ కూలమగుణ్యమైన, మిక్కిలి పెద్దసైజు సబ్బుతో స్నానం చేస, దానియందలి పరంపరాగతమైన శుభపర్పు నట్టి, మృదుపర్పునట్టి, పదార్థముల గుణములను అనుభవించి ఆనందించుడు. ఇప్పుడు కొత్త, ఎంతో పెద్ద నిలువుండే గుళాబీల పరిమళముయందు చేర్చబడి యంత్రముచే నీటు చేయబడ్డ పై మోత కానిత ములో నిలువయుంచబడినది.

డాక్టర్. రవీంద్రనాథ్ టాగూర్.

"ఏ విదేశసబ్బునూ గోద్రెజ్ కంటె శ్రేష్ఠమైనది కాదు అని నే నెరుగుదును; మరియు నేను గోద్రెజ్ సబ్బులను వాడుటయే ముఖ్యాంశంగా భావిస్తాను."

గోద్రెజ్ వెం. 1

Godrej లక్స్డ్ టాయిలెట్ సబ్బు

అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశీ

గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బులను, హెయిర్ టానిక్ (తలనూనెను) టాయిలెట్ పౌడర్‌ను... తయారుచేయును.

ISI మార్కు స్వదేశీ కూలమగు మరియు మంచిది

తక్కిన వారికి గోద్రెజ్ నెం. 2

వి.-11 కలిసిన పేపింగ్ పౌడర్ (కరకరలు)

అల్లుడు మరికి కమ్మని సిరాలు

భారత సైన్యాలకు అణ్వస్త్రాలు

తప్పనిసరి కావచ్చునని క్రుంజ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 22: మన యిరుగు పొరుగు దేశాలు అణ్వస్త్రాలనుసంపాదిస్తే తప్పనిసరిగా భారత సైన్యాలకు గూడా ఆధునిక ఆయుధాలను ఇవ్వవలసివస్తుందని డా॥ హృదయనాథ్ కుంజ్రూ ఇవాళ రాజ్యసభలో అన్నారు.

తానసలు అణ్వస్త్రాలను సమర్థించే వ్యక్తిని కాదంటూ, ప్రపంచం వీటిని ఉపయోగించకుండా ఉండాలనే తాను కోరుకున్నానని, ఐతే మనం వాస్తవ పరిస్థితులను గ్రహించటం మాత్రం తప్పనిసరి అని వివరించారు.

బడ్జెట్ ప్రతిపాదనలు ద్రవ్యోల్బణం అధికం చేయవచ్చునని తెలియజెప్పి, మధ్యతరగతులలో స్వల్పాదాయంతో కుటుంబాలను ఇవి దాదాపు అణచివేస్తాయనీ, పరోక్ష పన్నులు కూలి ధరలను కొంతగా పెంచుతాయని కూడా డా॥ కుంజ్రూ అనుమానించారు.

ప్రణాళికా విజయానికి అనుకూల వాతావరణం కల్పించటం అవసరమని శ్రీమతి సీతా పరమానంద్ చెప్పారు.

పెద్ద ఉద్యోగుల జీతాల్లో కోత

ఎక్కువ ఆదాయం వచ్చే అధికారులు తదితరవర్గాల జీతాల్లో నూటికి 10 వంతులు తగ్గించాలని శ్రీ యస్. పి. సింహ (కాం. అస్సాం) సూచించారు.

శ్రీ కె. హెచ్. కోళీ (కాం. బొంబాయి) పన్ను విధించదగు పరిమితిని కొంతమేరకు పెంచవలసిన అవసరమున్నదని, ఇప్పటి పరిస్థితులు ఇవ్వవలసినదానికి అనుగుణంగా లేవని అన్నారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ (కాం. బొంబాయి) పూర్వపు సంస్థానాధిపతులకు యిస్తున్న భరణాలమీద కూడా పన్ను వేయాలి.

డాక్టర్ రాధాకుముద్ ముఖర్జీ (రాష్ట్రపతిచే నియమితులు): పశ్చిమ జర్మనీలో మాదిరి జేబీయమైన పెట్టుబడిని వృద్ధిపరచటానికి కృషి జరగాలి.

శ్రీ ఆర్. పి. సిన్హా (పి. యస్. పి. బీహార్), ఆర్థికమంత్రి ప్రస్తుత పరిస్థితులను గమనించికూడా లోటును యింకా పెంచుకొంటూపోతే, మన ఆర్థికవ్యవస్థ చెయిజారిపోతుంది.

శ్రీ పి. నారాయణస్వామి నాయర్ (కమ్యూ. కేరళ) వాణిజ్యపు పైరులకు సంబంధించిన విదేశీ వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహిస్తే, ప్రణాళికకు కావలసిన ధనం లభిస్తుంది.

వీరంపాదిశా కిజ్యాయ్ (కాం. ఢిల్లీ) పోస్టుకార్డుల రేట్లు పెంచి, పన్ను విధించే కనిష్ఠ ఆదాయ పరిమితిని తగ్గించటంవల్ల మధ్యతరగతి ప్రజలపై గల భారం యింకా హెచ్చుతుంది.

శ్రీమతి మాయాదేవి ఛాత్రి (కాం. ప. బెంగాల్) మీనాక్ష ప్రయాణాలు, మొదటి తరగతి రైలుటిక్కెట్టు ఛార్జీలను పెంచటంద్వారా అధిక ఆదాయాన్ని రాబట్టాలి.

రష్యాలో అణ్వస్త్ర పరీక్షలు

టోక్యో, మే 22: జపాను విదేశాంగశాఖకు, రష్యానుంచి వచ్చిన ప్రత్యుత్తరాన్ని బట్టి, అణ్వస్త్ర పరీక్షను ఆదేశం మానుకోనేట్లు లేదని, పూర్వంలాగానే హెచ్చరికలు, అవి, లేకుండానే, ముందు గూడా ఆ పరీక్షలను జాగిస్తుందనే అనుకోవలసి వస్తున్నది.

జపాన్ ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి రష్యా ప్రభుత్వానికి ఒక ఉత్తరాన్ని వ్రాసింది. దానికి సమాధానం నేడు అందింది. అయితే, ఈ సమాధానం సందిగ్ధంగా వున్నందువల్ల, రష్యా తన పరీక్షలను మానుకోదనే అనుకోవలసి వస్తున్నది.

జపాన్ విదేశాంగశాఖ వారు మాట్లాడుతూ, రష్యా ఆదేశం మానుకోనట్లయితే, జపాను విదేశాంగశాఖ వారు అంటున్నారు.

హైదరాబాద్ పిలుపునందుకొని కాశీ!

కవిరాజ్ పండిత ముద్గదత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు.

• హైదరాబాదు •

ప్రతినెల 27 తేదీ తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠీరోడ్ ఫోన్: 5591 ఉ॥ 9 నుండి 12-30 వరకు సా॥ 4 నుండి 7-30 వరకు.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లుదుడు.

"నవరత్న కల్ప వాడండి"

పత్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా కొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

నరముల బలహీనత-అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం, దీర్ఘవ్యాధులు, నూతనవ్యాధులు, పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది.

ఆరోగ్యమును దేకూర్చు అదర్శ ఔషధము ఇది ఒక్కటే.

ఉచిత విలువేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KAI PA PHARMACY
Jullundur City (India)
Grams. "Navratna"

అణ్వస్త్రపరీక్షల నిషేధప్రచారం

ఫలిస్తుందని జపాన్ ప్రధాని ఆశాభావం

రంగూన్, మే 23: అణ్వస్త్రపరీక్షలను ఆపుచేయించడానికి జపాన్ తదితర దేశాలు చేస్తున్న ప్రచారం చివరికి ఫలించక మానదని, జపాన్ ప్రధాని శ్రీ కిషీ ఇక్కడ పత్రికాసమావేశంలో అన్నారు.

ఆగ్నేయాసియా పర్యటనపై ఇక్కడికి ఇవాళ చేరుకున్న జపాన్ ప్రధాని, తత్ప్రాంతపు రాజ్యాల ఆర్థికాభివృద్ధికి జపాన్ వీలైనంతవరకు తోడ్పడగలదన్నారు.

దేనినీ సాధించే సంకల్పంలేదు కాని, ఆదేశంతో వ్యాపారమాత్రం జపాన్ వృద్ధిపరుచుకోదల్చుకున్నదని చెప్పారు.

సమితిలో జపాన్‌కు సభ్యత్వం లభించడానికి సహాయపడిన బాండుంగ్ రాజ్యాలకు శ్రీ కిషీ కృతజ్ఞత ప్రకటించారు.

పసిఫిక్‌లో మళ్లీ అమెరికన్ పరీక్షలు?

వాషింగ్టన్, మే 22: వచ్చే ఏడాది పసిఫిక్ మహాసముద్రంలో మళ్ళీ అమెరికా ఉదజని బాంబులు పరీక్షిస్తుందనే వార్త సంగతి తిమ శేమీ తెలియదని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇవాళ పత్రికా సమావేశంలో విలేఖరుల ప్రశ్నలకు జవాబిచ్చారు.

కేంద్ర అమ్మకం పన్ను చట్టం సవరణ

నూలుకు గూడా వర్తింపు

న్యూఢిల్లీ, మే 22: కేంద్ర అమ్మకం పన్ను చట్టం వర్తించే వస్తువుల జాబితాలో నూలును గూడా చేరుస్తూ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బలిరాం భగత్ యీవాళ లోక్‌సభలో ఒక సవరణబిల్లును ప్రవేశపెట్టారు.

ఈ చట్టం, అంతర్రాష్ట్ర వ్యాపార వాణిజ్యాల దృష్ట్యా, కొన్నిముడి పదార్థాలకు ప్రత్యేక ప్రాధాన్యాన్ని యిచ్చి యీ వస్తువులపై ఏ రేటు చొప్పున, ఏపద్ధతిలో ఎంత సుంకాన్ని విధించవలసినదీ సూచిస్తూ, కొన్ని నిబంధనలను నిర్ణయించింది. వీటికి అనుగుణంగా రాష్ట్రాలు యీ పదార్థాల కొనుగోలు అమ్మకాల మీద, పన్నులు విధిస్తూ ఉంటాయి.

నూలును, చేనేత పరిశ్రమకు అత్యావశ్యకమైన ముడిపదార్థంగా యీ బిల్లులో పేర్కొనటం జరిగింది.

పన్నుల విచారణ సంఘం చేసిన ఒక సిఫారసును కూడా యీ బిల్లు అమలు జరుపుతుంది. ఇప్పుడు అమల్లో ఉన్న చట్టం ప్రకారం, యీ వస్తువులమీద ఏదో ఒకదశలో, మాత్రమే రాష్ట్రాలు పన్ను విధించవచ్చును. అయితే ఘట్టంలో పన్నును విధించేదీ నిర్ణయించుకునే అవకాశం మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. ఒక రాష్ట్రంలో యీ వస్తువుయొక్క తుది దశలోనే అంటే అమ్మకం, లేక కొనుగోలు సమయంలో మాత్రం, యీ సుంకాన్ని విధించాలని పన్నుల విచారణసంఘం సూచించింది.

ఈబిల్లు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకారం అయితే, అంతరాష్ట్ర అమ్మకంపన్నునుంచి ఏ వస్తువును అయినప్పటికీ మినహాయించే అవకాశం రాష్ట్రానికి ఉంటుంది.

జేబు దొంగలున్నారు జాగ్రత్తబోర్డులుతీసేయాలి

న్యూఢిల్లీ, మే 22: 'జేబు దొంగలున్నారు జాగ్రత్త' అని రైల్వే బుకింగు ఆఫీసులవద్ద కనిపించే బోర్డులను తొలగించాలని శ్రీ ఫిరోజ్ గాంధీ, (కాంగ్రెస్) రైల్వే మంత్రిని కోరారు.

దీనికి కారణాలను వివరిస్తూ రవాణా రేట్లను పెంచి రైలు ఛార్జీలపై పన్ను విధించటంలో తోడ్పడటం ద్వారా, మంత్రే స్వయంగా ప్రతివ్యక్తి జేబును కొట్టేశారని శ్రీ గాంధీ అనటంతోనే రైల్వే మంత్రితో సభా సభ్యులు గొల్లున నవ్వారు.

అమెరికాకు భారత్ నిరసన

కాశ్మీరును కబళించిందన్న డల్లెస్ ప్రకటనపై

న్యూఢిల్లీ, మే 22: భారతదేశం, కాశ్మీరును కబళించిందన్న అర్థాన్ని స్ఫురించేటట్లు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్, యిటీవల కాంగ్రెస్ సమావేశంలో చేసిన ఒక ప్రకటనకు, భారతదేశం నిరసన తెలియజేసిందనీ, అయితే అమెరికా ప్రభుత్వంనుంచి యింకా దీనికి సమాధానం 'రాలేదనీ శ్రీ నెహ్రూ యివాళ లోక్‌సభలో చెప్పారు.

సెప్టెంబర్ ఆఖరువరకు ఉల్లిగడ్డల ఎగుమతి

న్యూఢిల్లీ, మే 22: ఈ సంవత్సరం సెప్టెంబర్ ఆఖరువరకు ఉల్లిగడ్డలను ఎగుమతిచేయటానికి వీలుగా కొత్త కోటాలను విడుదలచేయటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది.

లైసెన్సు వివరాలను విశాఖపట్నం పద్దగల దిగుమతి, ఎగుమతుల కంట్రోలరీ ప్రకటిస్తారు.

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్తి రఘురామయ్యచే రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ 'ప్రమాణస్వీకారం' చేయిస్తున్నారు.

భూవసతుల సమీకరణలో రాష్ట్రాలకు కేంద్రం సహాయం

ప్రతిరాష్ట్రం నికరం ఖర్చుల్లోను 50% భరించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, మే 22: వ్యవసాయక్షేత్రాల సమీకరణం నిమిత్తం ఒకరాష్ట్రానికి అయ్యే నికరం ఖర్చులలో నూటికి 50 వంతుల ఖర్చులను కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, అయితే, కేంద్రం భరించే ఈ ఖర్చులు ఏసందర్భంలోను మొత్తం అయ్యే ఖర్చులలో 25% మించరాదని, భారత ఉపప్రణాళికా మంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ తిమ్మయ్య చేసిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, శ్రీ మిశ్రా ఈలా అన్నారు: దేశంలో భూవసతుల సమీకరణాన్ని గురించి వివిధరాష్ట్రాలలో వున్న సమస్యలను, వాటికి ఆరాష్ట్రాలు తయారుచేసిన పరిష్కార మార్గాలను ప్లానింగ్ కమిషన్ పరిశీలించింది. రాష్ట్రాలు ఈ విషయంలో గడించిన అనుభవాన్ని అందరికీ ఉపయోగపడేట్లు చెయ్యడంకోసం, ఈ పరిశీలన జాగింది. ఇప్పుడు, ఈ కార్యాన్ని నిర్వహించే పద్ధతులను సూచిస్తూ కమిషన్ వారు ఒక నివేదికను గూడా తయారుచేశారు. అన్ని రాష్ట్రాలకు దానిని అందజేశారు. ఇక ఇప్పుడు ఈ వ్యవసాయ క్షేత్ర సమీకరణకార్యం, పూర్వం కన్నా బాగా సాగడానికి, అధికోత్పత్తి కార్యక్రమంలో భాగంగా, ఆవసలకు కేంద్రం సహాయం చెయ్యడానికి నిశ్చయించుకుంది.

కుటుంబ భూవసతి

కుటుంబ భూవసతిని గూర్చి రెండో పంచవర్ష ప్రణాళికలో కొన్ని ముఖ్యమైన సూచనలు వున్నాయనీ, అందులో ఈ భూవసతిని నిర్ణయించడానికి, భూమితరము, రివిన్యూ వ్యవహారాలు తెలిసిన నిపుణులనుపేసి, విచారణ జరిపించాలని ఒక సూచన వున్నదని, దాని ప్రకారం ఇప్పుడు ఒక నిపుణుల సంఘాన్ని నియమించి, కరిలక్షణ జరిపిస్తున్నారని సూచా శ్రీ మిశ్రా ఈసందర్భంలో చెప్పారు.

వివిధరాష్ట్రాలలో భూమి సంస్కరణలు

ఆ అనంతరం శ్రీ మిశ్రా వివిధ రాష్ట్రాలలో కొనసాగుతున్న భూమి సంస్కరణలను గురించి వివరించారు.

(1) బీహార్: ఈ రాష్ట్రంలో భూవసతి పరిమితులబిల్లు తయారైంది. ఎన్నికలకుముందే సెలెక్టుకమిటీ పరిశీలన గూడా పూర్తిఅయింది. ఇంకా ఇది చట్టంకాలేదు. భూమియొక్క నాణ్యాన్నిబట్టి ఈ పరిమితిని, 25 నుండి 75 ఎకరాలదాకా బిల్లు నిర్ణయిస్తోంది. అంతకుమించిన భూమిని ప్రభుత్వం తీసుకుంటుంది. కవులు చేస్తున్నవాళ్లకు రక్షణలు, అవ్వి అదివరకే సమకూర్చబడినాయి. మొత్తం పంటలో 7/20 వంతు కవులకుగా నిర్ణయించారు.

(2) బొంబాయి: భూమికవులు చట్టాన్ని ఈరాష్ట్రంలో 1956 లో సవరించారు. 1956-57 లో ఇది అమలులోకి వచ్చింది. దీనిప్రకారం ఖాళీగుండు కవులుకు ఇచ్చిన పొలంలో సగంకన్నా ఎక్కువభూమిని రైతుల దగ్గరనుంచి తీసుకోకూడదు. ఇందుకు గూడా ఒకపరతువుంది. ఆ తీసుకునే నేల ఆర్థిక 8 భూవసతులకు మించి వుండకూడదు. అయితే ఈసూత్రం పన్నకొరకు భూమందులకు పట్టదు. ఈరాష్ట్రంలో ఆర్థిక భూవసతి (ఎకనమిక్ హోల్డింగ్) అంటే, 16 ఎకరాల జిరాయతీ భూమి అనిగాని, పకొలానికి నీరు అందే 8 ఎకరాల మాగాణీ భూమి అనికాని, ఎప్పుడూ నీరు అందే 4 ఎకరాల మాగాణీ అనిగాని, అర్థము.

(3) జమ్మూ కాశ్మీర్:-1950 లో ఈ రాష్ట్రం భూవసతి పరిమితిని 22½ ఎకరాలుగా నిర్ణయించారు. ఆ పైన అంత భూమిని ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా తీసుకుంది. కవులుదారు రక్షణకు శాసనంవుంది. ఇంకా మరికొన్ని భూమి సంస్కరణలను ప్రవేశపెట్టడాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

(4) కేరళ:-1950 నుంచి కవులు చేసే వాళ్ళను భూములోంచి వెళ్ళగొట్టడం ఆగిపోయింది. పరదార్లను, కుడికిడప్పకారులను, గెంటేందుకు వీలులేకుండా ఇప్పుడు ఒక ఆర్డినెన్సు జారీ అయింది. ఇప్పుడు భూమి సంస్కరణలను గూర్చి సమగ్రమైన ప్రతిపాదనలు తయారవుతున్నాయి.

(5) మధ్యప్రదేశ్: భూమి సంస్కరణలను తయారు చెయ్యడానికి ఇక్కడ ఒక సంఘాన్ని వేశారు. ఆ సంఘం వారు నివేదికను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడుదానిపరిశీలిస్తున్నది.

(6) మద్రాసు:-భూమి నాణ్యాన్ని బట్టి ఈ రాష్ట్రంలో కవులు మొత్తాన్ని నిర్ణయించారు. మొత్తం పంటలో 33⅓ మొదలు 40% దాకా, ఇది వుంది. రైతును భూమిలోంచి వెళ్ళగొట్టకుండా అదివరకే శాసనాలు వున్నాయి. అట్లా వెళ్ళగొట్టిన వారికి తిరిగి భూమిని కవులుకు ఇచ్చేందుకు వీలుగా 1958 లో ఒక శాసనం అమలులోకి వచ్చింది. సమగ్రభూమి సంస్కరణల ప్రతిపాదనలను ఇప్పుడు ఈ రాష్ట్రంగూడా తయారు చేస్తున్నది.

(7) మైసూరు:-ఈ రాష్ట్రంలో గూడా సమగ్ర భూమి సంస్కరణలను గూర్చి ఆలోచనలు జరుగుతున్నాయి. రైతులను భూమిలోంచి వెళ్ళగొట్టేందుకు వీలులేకుండా, అదివరకే శాసనాలు చేశారు.

(8) పంజాబు:-పూర్వం పెప్సుగా వున్న ప్రాంతంలో భూవసతి పరిమితిని నిర్ణయించారు. మామూలు. బాళ్ళకయితే 30 ఎకరాలు. కొండితేపులకు 40 ఎకరాలు. అంతకు పైబడిన వేలను ప్రభుత్వం పరిహారం ఇచ్చితీసుకుంటుంది. అప్పటి పంజాబు రాష్ట్రంలోగూడా ఒక శాసనం అమలు జరిగింది. దీన్నిబట్టి 30 ఎకరాలకు పైబడి ఎవరికీ భూమి ఉండకూడదు. (కొండితేపులకు 50 ఎకరాలు) ఆపై భూమిని ప్రభుత్వం తీసుకోవచ్చు. వీటిని అమలు పరచడానికి నియమ నిబంధనలు ఇప్పుడు తయారవుతున్నాయి.

(9) రాజస్థాన్: ఇక్కడ జాగీర్దారీ పద్ధతిని రద్దుచేసివేశారు. కౌలుదారీ చట్టాన్నిగూడా చేశారు. భూవసతి పరిమితిని సూచించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

(10) ఉత్తరప్రదేశ్: ఈ రాష్ట్రంలో జమీందారీ రద్దుశాసనం అమలు జరిగింది. అట్లాగే జాగీర్దారీలను వాటిని గూడా రద్దుచేశారు.

(11) పశ్చిమ బెంగాలు: ఈ రాష్ట్రములో భూవసతి పరిమితి 25 ఎకరాలుగా నిర్ణయించారు. అయితే యీ ఏర్పాటు ఇంకా అమలు జరగలేదు. అందుకు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అంతకు మించిన నేలలను ప్రభుత్వం పరిహారం యిచ్చి తీసుకుంటుంది.

(12) ఢిల్లీ: భూవసతి పరిమితి బిల్లు తయారవుతోంది.

ఐక్ ఇండోనీషియా వెళ్లలేరు

జకార్తా, మే 22: ఇండోనీషియా రావలసిందని అధ్యక్షుడు శ్రీ సుకర్నో పంపిన ఆహ్వానాన్ని స్వీకరించలేకపోతున్నానని అమెరికా అధ్యక్షులు శ్రీ ఐసెన్‌హోవర్ తెలియపరిచారు.

శ్రీ ఐసెన్‌హోవర్‌కు శ్రీ సుకర్నో ఆహ్వానం పంపడం ఇది మూడోసారి.

సామ్రాజ్యవాదుల బంట్లు

పాక్ పాలకులపై గఫార్ ఖాన్ విమర్శ

కరాచీ, మే 22: ప్రస్తుత పాకిస్తాన్ పరిపాలకులలో కొద్దిమందిని మినహాయిస్తే, మిగిలినవారంతా స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బంట్లేనని, వేళాన్ని తమ జాగీర్లుగా మార్చుకోవాలని వీరు ప్రయత్నిస్తున్నారనీ జాతీయపత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఖాన్ అబుల్ గఫార్ ఖాన్ విమర్శించారు. ప్రజాశ్రేయస్సుకోసం పోరాడేవారిని వేళవిద్రోహులంటున్నారే కాని తన చేతులతో తన గృహాన్ని ఎప్పుడూ నాశనం చేసికొనడనీ, నిష్కల్మష రాజకీయాలకు భయపడేవారే ఇలాంటి అసూయక ఆరోపణలు చేస్తున్నారనీ కూడా ఆయన అన్నారు. పాకిస్తాన్ నిర్మాణానికి తాను వ్యతిరేకిని కానని, ఈ రాజ్యంకోసం పాయకు లభలంచిన విధానాన్నే ప్రతిఘటించానని అన్నారు. త్వరలో ఎన్నికలు జరగాలనీ, పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ కూడదనీ ఆయన హెచ్చరించారు.

సురావర్దీ, భషానీ అనుచరుల మధ్య ఘర్షణ

ఢాకా, మే 22: గత ఆదివారం బోగ్రాలో జరిగిన కర్షక సమావేశంలో సురావర్దీ, మౌలానా భషానీ అనుచరుల మధ్య సంఘర్షణ జరిగిందనీ, ఇందువల్ల 9 మంది గాయపడ్డారనీ ఇక్కడి పత్రికలు ప్రచురించాయి.

పాకిస్తాన్ అంతరంగిక, విదేశీ విధానాలపై, సురావర్దీ, భషానీల మధ్య గత ఫిబ్రవరిలో కర్గాలిలో జరిగిన అవామీ లీగ్ సభలో తీవ్ర విభేదాలు ప్రారంభమైనాయి.

కాడీకరణంవల్ల ఎవ్వరికీ, ముఖ్యంగా రాజకీయవాదులకు, మేలుచేకూరదని ఈ ఘర్షణ అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ భషానీ అన్నారు. ప్రజల దారిద్ర్యనివారణకు తూర్పు పాకిస్తాన్‌కు స్వపరిపాలనాధికారం కావాలన్నారు. కర్గాలి సమావేశంలో కొన్ని ద్వారాలకు మహాత్మా గాంధీ, రవీంద్రనాథ టాగూర్ మొదలైన భారతీయ నాయకుల పేర్లు పెట్టినందుకు చేసిన విమర్శకు శ్రీ భషానీ సమాధానం చెప్పారు. వీరు ప్రపంచంలోని మహోత్తమ నాయకులలోనివారనీ, ఇలాంటి వారిని గౌరవించడం తప్పు ఏమీకాదనీ, స్టాలిన్ కమ్యూనిస్టే అయినా ఆయన మరణించినప్పుడు ముస్లిం లీగ్ ప్రభుత్వం కూడా శ్రద్ధాంజలి సమర్పించిందనీ ఆయన అన్నారు.

మొక్కలపెంపకానికి అణుశక్తి

కేంద్రవ్యవసాయమంత్రి సూచన

న్యూఢిల్లీ, మే 23: భారతదేశంలో మొక్కల పెంపకానికి అణుశక్తిని వినియోగించడానికి ఏర్పాటు జరుగుతాయని ఆహార, వ్యవసాయశాఖల మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ తెలియపరిచారు.

ఉత్తమజాతి మొక్కలు, పశువుల పుట్టుక, అభివృద్ధి విషయాలను పరిశోధించే శాస్త్రజ్ఞుల సమావేశాలకు ప్రారంభోత్సవం జరుగుతూ, బొంబాయిలో వ్యవసాయ పరిశోధకమండలి కేంద్రంలోనూ వారపరిశోధన కేంద్రంలోనూ కోబాల్ట్-60 గామా కిరణ ప్రసారకేంద్రాలు నెలకొల్పగలరని శ్రీ జైన్ చెప్పారు.

కైరో, మే 22: ఈజిప్టుకు చెందిన రేవుల్లో బ్రిటిష్ ఫ్రెంచి ఓడలనుంచి కాని ఆఓడల్లోకిగాని సరుకు దించడం ఎక్కించడంలో విధించిన నిర్బంధాలను తొలగించారనే వార్త నిజంకాదని, ఆర్థిక మంత్రి డా॥ అబ్దుల్ కైసున్నీ ప్రకటించారు.

రష్యానుంచి వస్త్రం మిల్లు

న్యూఢిల్లీ, మే 23: డబ్బు తరువాత చెల్లించేపద్ధతి రష్యానుండి 13 వేల కర్రుల్లోకి వస్త్రం మిల్లును కొనడం జరుగుతుందని, పరిశ్రమల శాఖల సహాయమంత్రి శ్రీ మనుభాయ్ షాయి వాళ్ళ రాజ్యసభలో చెప్పారు.

కాయిదా పద్ధతులపై డబ్బు చెల్లించేపద్ధతిని రష్యాను ఇండియా తొలి సారిగా భారత ప్రభుత్వము, పోలియట్ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నదని ఇంతవరకు తప్పందం కుదరలేదని శ్రీషా చెప్పారు.

భారతదేశంలో థోరియం గనులు

న్యూఢిల్లీ, మే 23: పారిశ్రామిక శక్తి రయూరీకి అవశ్యకమైన థోరియంలాంటి ఖనిజాలు, దేశంలోని తీరాన్య ప్రాంతాలలో లభ్యం అయ్యేటట్లు భారత అణుశక్తిశాఖ గుర్తించిందని శ్రీ నెహ్రూ యివాళ లోక్‌సభలో తెలియజేశారు.

ఈ థోరియంగని వివరాలు ప్రకటించటం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వాంఛనీయంకాదని ప్రధాని అన్నారు.

తత్ప్రాంతాల్లో తీవ్రపరిశోధనలు కొనసాగుతున్నయంటూ యీ ఖనిజ పుత్రిత్వకలంటే యితర చర్యలు పరిశీలనా ఫలితాలపై ఆధారపడి ఉంటాయని ప్రధాని అన్నారు.

యజమానులకు పనివారికీ సఖ్యత

నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 22: యజమానులు, పనివారు పరస్పర దృష్టితో వ్యవహరించడం కూడదనీ, ఇరువురూ పరస్పరాలతో వర్తించాలని భారత పారిశ్రామిక యజమానుల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ శ్రమ కార్మికశాఖా మంత్రి శ్రీ నందా అన్నారు. పనివారికి తగు సౌకర్యాలు కలుగచేయడం యజమానుల కర్తవ్యమనీ, శాంతియుతంగా పాటుపడుతున్న ఆర్థిక సాంఘిక విప్లవం దెబ్బతింటుందనీ అన్నారు.

డ్యూమెక్స్

వారికి డ్యూమెక్స్ బేబి ఫుడ్ నిచ్చి వారెట్లు పెరిగెదరో చూడుడు

తల్లి బిడ్డలు కామెందుకు డ్యూమెక్స్‌ను కోరెదరో మీకు చెప్పలేరు.... కాని వారికది లభించి నప్పుడు వారింతఆనందపడెదరో కనిపెట్టండి దీనిలో ఆశ్చర్యమేముంది! ఎందుకంటే డ్యూమెక్స్ తల్లిపాల తర్వాత మిక్కిలి శ్రేష్ఠమైనది.

ట్రేయాన్స్ రేయాన్ నూలుతో తయారైన బట్టలు పోడిమి మన్నిక కలవి

"ట్రేయాన్స్" రేయాన్ నూలుతో తయారైన బట్టలు అందానికి, మన్నికకు పేరొందినవి.
"ట్రేయాన్స్" రేయాన్ నూలు 100, 120, 150 డినీయర్స్‌లో దొరకును.
"ట్రేయాన్స్" వెల్యులోస్ ట్రాన్స్‌పరెంట్ ఫిలిం ఆధునిక మైన ప్యాకింగుకు సరైన పాదవము.
మీ సామగ్రిని ఆధునిక పద్ధతిలో ప్యాకింగ్ చేయండి "ట్రేయాన్స్" ట్రాన్స్‌పరెంట్ వెల్యులోస్ ఫిలిం 30" × 30" సైజులలో ఒక్కొక్కటి 500 షీట్ల తీములలో లభించును.



TRAYONS

స్టాకిస్టులు:
రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఫోన్ 2543. 27. కోరల్ మర్చంట్ వీధి, మద్రాసు-1. Grams: CELYARN
హైదరాబాద్‌కు సబ్ స్టాకిస్టులు: ఆర్. కుప్పుస్వామి అండ్ కో. పాన్‌బజార్, సికింద్రాబాద్.

Printed and Published for Nageswaar Rao Estates (private Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1: Editor S. Sambu Prasadh.